RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 236 మంగళవారం 25 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు

- కేబినెట్ కూర్పుపై కసరత్తు
- ఉగాది పండగ లోపు రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణను పూర్తి చేయాలనే లక్ష్యం
- సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ
- ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో,మంత్రి ఉత్తమ్



ఉగాది పండగ లోపు రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణను పూర్తి చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్టానం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఢిల్లీ చేరుకున్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో వారు సమావేశం కానున్నారు. అనంతరం పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో వారు భేటీ కానున్నారు.పార్టీ అధిష్టానం పిలుపుతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. మరి కాసేపట్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కానీ.. ఏఐసీసీ నూతన కార్యాలయంలో కానీ పార్టీ అధిష్టానం పెద్దలతో వీరంతా భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా కేబినెట్ విస్తరణపై చర్చించనున్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు.సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్టానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సమావేశానికి తెలంగాణ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం హాజరు కానున్నారు. ఇక ఈ ఢిల్లీ పర్యటనలో - మిగతా 2 లో

### ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల్లో భాగంగా డ్రిల్ అండ్ బ్లాస్ట్ విధానం!



- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని సీఎం ఆదేశం
- మృతదేహాలను వీలైనంత త్వరగా వెలికి తీసేలా చూడాలన్న సీఎం
- సొరంగంలో డ్రిల్ అండ్ బ్లాస్ట్ విధానాన్ని ఉపయోగించే యోచనలో ప్రభుత్వం
- డీవాటరింగ్, శిథిలాలు, మట్టి తరలింపు టీబీఎం అవశేషాల తరలింపు ప్రక్రియ ముమ్మరం

### ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నార్థకంగా మహిళల భద్రత



ఎంఎంటీఎస్ రైలులో ఉద్యోగినిపై అత్యాచారయత్నం

అత్యాచారయత్నం ఘటన యావత్ తెలంగాణ సమాజాన్ని కలిచివేసింది

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు

### తానా మహాసభలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం..!



- తానా మహాసభలకు సర్వం సిద్ధం
- ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను గుర్తుకు తెచ్చే విధంగా సంబరాలు
- తరతరాల తెలుగు దనం- తరలివచ్చే యువతరం అనే థీమ్‌తో ఘనంగా మహాసభలు

## టీటీడీ పాలక మండలి పలు సంచలన నిర్ణయాలు



- 2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో పాలక మండలి ఆమోదం
- ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలు
- అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతో పాటు 15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం!
- ప్రత్యామ్నాయంగా 50ఎకరాల భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి

టీటీడీ పాలక మండలి పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో పాలకమండలి ఆమోదం తెలిపింది. - మిగతా 2 లో

### ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంలో 50వేల మంది మృతి



- అతిపెద్ద ఆస్పత్రిపై భీకర దాడులు!
- యుద్ధంలో ఇప్పటివరకు 50వేల మందికి పాలస్తీనియన్లు మృతి
- 1.13 లక్షల మంది గాయాలు
- హమాస్ కీలక నేత సలాహ్ అల్ బర్దావీల్, ఆయన భార్య మృతి
- తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందం ఇటీవల ముగియగా గాజాపై భారీ దాడులు

### కామెడీ పేరుతో శిందేను అవమానిస్తారా?



- మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేపై స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా వివాస్పద వ్యాఖ్యలు
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన శివసేన శిందే వర్గం కార్యకర్తలు!
- కునాల్ క్షమాపణలు చెప్పాల్సిందే'
- ఫడణవీస్ స్ట్రాంగ్ వార్నింగ్

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్



- ముస్లిం సోదరుల కుటుంబాలకు కేసీఆర్ రంజాన్ తోఫా ఇచ్చేవారు
- ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్
- సిద్దిపేట జిల్లా గజ్వేల్ మదీనా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో హరీశ్‌రావు
- మైనారిటీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్కూళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో విలీనం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 మంది మంత్రులను నియమించినా అందులో ఒక్క మైనారిటీ మంత్రికి కూడా లేరు

హరీశ్‌రావు తెలంగాణలో మైనారిటీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కానీ, ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల పాలనలో ఏం చేసిందో నాకంటే మీకే బాగా ఎక్కువ తెలుసని అన్నారు. రంజాన్ నెలలో పేద ముస్లిం సోదరుల కుటుంబాలకు కేసీఆర్ రంజాన్ తోఫా ఇచ్చేవారని.. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్ అయిపోయిందని అన్నారు.తెలంగాణలో మైనారిటీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కానీ, ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల పాలనలో ఏం చేసిందో నాకంటే మీకే బాగా ఎక్కువ తెలుసని అన్నారు. రంజాన్ నెలలో పేద ముస్లిం సోదరుల కుటుంబాలకు కేసీఆర్ రంజాన్ తోఫా ఇచ్చేవారని.. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్ అయిపోయిందని అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ మదీనా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో హరీశ్‌రావు పాల్గొన్నారు. - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంలో 50వేల మంది మృతి



దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంలో ఉన్న అతిపెద్ద ఆస్పత్రిపై ఇజ్రాయెల్ సైన్యం దాడి చేసింది. ఈ దాడిలో ఒకరు మృతి చెందగా, పదుల సంఖ్యలో రోగులు గాయపడ్డారు. ఈ మేరకు గాజా ఆరోగ్య శాఖ ప్రకటన విడుదల చేసింది. ఇజ్రాయెల్ దాడి కారణంగా ఆస్పత్రిలోని సర్జికల్ భవనంలో మంటలు చెలరేగాయని తెలిపింది. అటు నాజర్ ఆస్పత్రిపై దాడి చేశామని ఇజ్రాయెల్ సైన్యం కూడా ధ్రువీకరించింది. ఆస్పత్రిలో హమాస్ మిలిటెంట్లు కార్యకలాపాలు సాగిస్తున్నారని, అందుకే దాడి చేశామని వెల్లడించింది. గత 24 గంటల్లో గాజా పట్టీలో ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడుల్లో 26 పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 50వేల మందికి పాలస్తీనియన్లు మృతిచెందారని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇంకా 1.13 లక్షల మంది గాయపడినట్లు వివరించింది.ఆదివారం ఖాన్ యూనిస్ నగరంపై ఇజ్రాయెల్ నిర్వహించిన దాడిలో హమాస్ కీలక నేత సలాహ్ అల్ బర్దావీల్(66) మృతి చెందారు. ఆయనతో పాటు భార్య కూడా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఖాన్ యూనిస్ శరణార్థి శిబిరంలో జన్మించిన బర్దావీల్, హమాస్ సీనియర్ నేత యాహ్యా సిన్వర్‌కు సన్నిహితుడు. హమాస్ రాజకీయ విభాగానికి నాయకుడు. ఇజ్రాయెల్ దాడుల్లో సిన్వర్, ముస్తాహాలు చనిపోయినప్పటి నుంచి బర్దావీలే హమాస్‌లో కీలకనేతగా ఉంటున్నారు.మరోవైపు గాజా నుంచి పాలస్తీనియన్లను తరలించేందుకు కొత్త డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. దీనికి ఆ దేశ మంత్రిమండలి సైతం శనివారం ఆమోదం తెలిపింది. గాజా నుంచి పాలస్తీనియన్లు జోర్డాన్, ఈజిప్ట తదితర దేశాలకు శాశ్వతంగా తరలివెళ్లాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ఇందుకోసం ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.అయితే, ఇజ్రాయెల్- హమాస్ మధ్య జరిగిన తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందం ఇటీవల ముగియగా గత మంగళవారం గాజాపై ఐడీఎఫ్ దళాలు భారీ దాడులు చేశాయి. ఇందులో 400 మందికి పైగా మృతిచెందగా అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. మిగిలిన బందీల విడుదలకు హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వివరించారు. ఈ దాడులను తీవ్రంగా ఖండించిన హమాస్, అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇజ్రాయెల్‌ను హెచ్చరించింది. ఈ క్రమంలోనే గురువారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 85 మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్ బందీలను విడిచిపెట్టకపోతే గాజాలోని భూభాగాలను ఒక్కొక్కటిగా ఆక్రమిస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ హెచ్చరించారు.

# 'కామెడీ పేరుతో శిందేను అవమానిస్తారా?






మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేపై స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ తీవ్రంగా స్పందించారు. కునాల్ తీరును తీవ్రంగా ఖండించారు. "నేను హాస్యానికి వ్యతిరేకం కాదు. అయితే ఆ పేరుతో ఇతరులను అగౌరవపరచడం ఆమోదయోగ్యం కాదు. దిగజారుడు హాస్యంతో డిప్యూటీ సీఎంను అగౌరవపరచడం సరికాదు. ఈ వ్యాఖ్యలపై కునాల్? క్షమాపణలు చెప్పాలి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చట్టపరమైన చర్యలు తప్పవ్ !**

ఉపముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్టాండప్? కమెడియన్? కునాల్?పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఎం వెల్లడించారు. మరో డిప్యూటీ సీఎం, ఎన్‌సీపీ నేత అజిత్ పవార్ కూడా ఈ వ్యవహారంపై స్పందించారు. "ఎవరూ చట్ట పరిధి దాటి వ్యవహరించకూడదు. ఎవరైనా హద్దుల్లో ఉండే మాట్లాడాలి. ఒక్కొక్కరికి భిన్నమైన అభిప్రాయాలు ఉండవచ్చు. కానీ వారి మాటల ద్వారా పోలీసుశాఖ జోక్యం చేసుకొనే పరిస్థితి ఉండకూడదు" అని సున్నితంగా హెచ్చరించారు.

**కామెడీ షోలో బ్యాడ్ జోక్స్**

ఖార్ ప్రాంతంలోని ది యూనికాంటినెంటల్ హోటల్‌లోని హాబిటాట్ కామెడీ క్లబ్‌లో కునాల్ కమ్రా షో జరిగింది. ఇందులో కమ్రా మహారాష్ట్ర డిప్యూటీ సీఎంను ఉద్దేశిస్తూ ఓ జోక్ వేశారు. "శివసేన నుంచి శివసేన బయటికి వచ్చింది. ఎన్సీపీ నుంచి ఎన్సీపీ విడిపోయింది. అంతా గందరగోళంగా ఉంది" అంటూ మహారాష్ట్ర రాజకీయాల గురించి మాట్లాడారు. అక్కడితో ఊరుకోకుండా ఆ కమెడియన్ ఏక్‌నాథ్ శిందేను ద్రోహిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా 'దిల్ తో పాగల్ హై' అనే హిందీ పాటలోని చరణాలను రాజకీయాలకు అనుగుణంగా మార్చి అవమానకర రీతిలో పాడారు.

**హోటల్‌పై దాడి**

దీనికి సంబంధించిన వీడియోను శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్‌రౌత్ 'ఎక్స్'లో పోస్ట్ చేస్తూ 'కునాల్ కా కమల్' అంటూ ఎద్దేవా చేశారు. కమెడియన్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తంచేసిన శివసేన కార్యకర్తలు ఆదివారం రాత్రి ఆ షో జరిగిన హోటల్‌పై దాడి చేశారు. కమ్రా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ దాడికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి కొంతమంది శివసేన కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు, తాజా పరిణామాల నేపథ్యంలో తమ క్లబ్‌ను మూసివేస్తున్నట్లు హాబిటాట్ స్టూడియో ప్రకటించింది.మరోవైపు కమెడియన్ వ్యాఖ్యలపై శివసేన కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కమ్రాపై కేసు నమోదు చేశారు. మొత్తానికి ఈ ఘటన రాజకీయ వివాదానికి దారితీసింది. కునాల్ కమ్రా ఎలాంటి తప్పు చేయలేదని శివసేన %ఖదీ% నేత ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. కమ్రా కేవలం తన అభిప్రాయాలను వ్యక్తం చేశాడని, వాస్తవాలను చెప్పి, ప్రజాభిప్రాయాన్ని వినిపించాడని పేర్కొన్నారు. హోటల్‌పై దాడిని శివసేన %ఖదీ% నేత ఆదిత్య ఠాక్రే ఖండించారు. కమెడియన్ పాడిన పాట 100శాతం వాస్తవమేనన్నారు. అయితే, దాడి ఘటన మాత్రం కుట్ర పూరితమైనదని ఆరోపించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నార్థకంగా మహిళల భద్రత



నిన్న సాయంత్రం ఎంఎంటీఎస్ రైలులో ఉద్యోగినిపై జరిగిన అత్యాచారయత్నం ఘటన యావత్ తెలంగాణ సమాజాన్ని కలిచివేసింది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని ప్రశ్నించారు.ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నది. మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణం. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని ప్రగల్బాలు పలకడం కాదు, ముందు మహిళల ప్రాణాలకు భద్రత కల్పించండి అని హరీశ్‌రావు సూచించారు.

# తిరుమలలో ఈ రూల్స్ పాటించాల్సిందే

మొదటిపేజీ తరువాయి



పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు టీటీడీని ఆదేశించారని తెలిపారు. అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతో పాటు 15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం చేసుకొని.. ప్రత్యామ్నాయంగా 50ఎకరాల భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి కేటాయిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శ్రీవాణి ట్రస్టుతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పారు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను తొలగిస్తామని ప్రకటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం..ఇప్పటికే పలువురు సీఎంలు ఆలయ నిర్మాణాలకు ఆమోదం తెలిపారని గుర్తుచేశారు. ఏపీలో పలు చోట్ల నిలిచిపోయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. సైన్స్ సిటీకి టీటీడీ కేటాయించిన 20 ఏకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. టీటీడీ ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు. లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. టీటీడీ ఉద్యోగుల నేమ్ బ్యాడ్జ్‌లు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, కరీంనగర్‌లలో నూతనంగా ఆలయాలు నిర్మిస్తున్నామని ప్రకటించారు. 180 మంది కాంట్రాక్టు లెక్చరర్‌లకు జీత భత్యాల పెంపుపై కమిటీ వేశామని చెప్పారు. వికలాంగులు, వృద్ధులకు అఫ్‌లైన్‌లో టికెట్స్ జారీపై కమిటీ వేశామని అన్నారు. పాత ఆగమ సలహా మండలిని రద్దు చేశామని.. త్వరలోనే నూతన కమిటీని నియమిస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. గూగుల్ సంస్థ ద్వారా తిరుమల కార్యకలాపాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల్లో భాగంగా డ్రిల్ అండ్ బ్లాస్ట్ విధానం !

మొదటిపేజీ తరువాయి



శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గంలో ప్రమాదం జరిగి నెల రోజులు దాటిపోయింది. ఇప్పటివరకు ప్రమాదంలో చిక్కుకున్న 8 మందిలో ఒక్కరి మృతదేహాన్నిమాత్రమే వెలికి తీసిన సహాయ బృందాలు ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగిస్తున్నాయి. అనుమానిత ప్రాంతాలైన డీ-1, డీ-2 వద్ద తవ్వకాలు జరిపినా ఇప్పటికీ కనీస ఆనవాళ్లు కూడా లభించలేదు. ఇక డీ-1 నుంచి ప్రమాదం జరిగిన ప్రదేశం వరకూ 50 మీటర్ల మేర సహాయక చర్యలు చేపట్టే పరిస్థితి లేదు.అక్కడ రెస్క్యూ చేపట్టేందుకు రోబోటిక్స్‌ను లోపలికి పంపినా ఫలితం లేదు. ఈ నేపథ్యంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సహాయక చర్యల పురోగతిపై సమీక్ష నిర్వహించిన సీఎం వీలైనంత త్వరగా మృతదేహాలను బైటకు తీసేందుకు చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.సహాయక చర్యలు వేగవంతం చేయాలని సీఎం ఆదేశం : సొరంగంలో చిక్కుకుపోయిన ఏడుగురి కోసం అన్వేషణ, సహాయక చర్యలపై అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సహా విపత్తు నిర్వాహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఎన్?డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలు, హైడ్రా సహా పలు ఏజెన్సీలకు సంబంధించిన ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.మృతదేహాలను వీలైనంత త్వరగా బయటకు తీసుకురండి : సహాయక చర్యల పురోగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మృతదేహాలను వీలైనంత త్వరగా బయటకు తీసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. తాత్కాలిక చర్యలతో పాటు, శాశ్వత చర్యలపై కూడా దృష్టి పెట్టాలని మార్గనిర్దేశనం చేశారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకెళ్లాలన్న ముఖ్యమంత్రి, ఎన్?జీఆర్?ఐ, జియాలాజికల్ సర్వే అఫ్ ఇండియాతో అధ్యయనం చేసి ముందుకు వెళ్లాలన్నారు.సొరంగం వద్ద ప్రస్తుత పరిస్థితి ఇదీ : ప్రస్తుతం డీ-2 వద్ద లోపలికి వెళ్లకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అక్కడ టోటల్? స్టేషన్ ద్వారా సొరంగం ఏమైనా కుంగుతుందా? ప్రస్తుతం డీవాటరింగ్, శిథిలాలు, మట్టి తరలింపు టీబీఎం అవశేషాల తరలింపు ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది.

# తానా మహాసభలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం..!

మొదటిపేజీ తరువాయి



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మహాసభలకు సర్వం సిద్ధమైంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి తానా సభలను నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే తానా 24వ సభలు జులై 3 నుంచి 5వ తేదీ వరకు డెట్రాయిట్ లో జరగనున్నాయి.ప్రతి పదేళ్లకు ఒకసారి డెట్రాయిట్‌లో మహాసభలు జరగడం ఆనవాయితీగా కనిపిస్తోంది. 2005, 2015 సంవత్సరాల్లోనూ ఇక్కడే తానా మహాసభలు జరిగాయి. ఇప్పుడు కూడా ఆ ఆనవాయితీకి కొనసాగిస్తూ 2025 మహాసభలను సైతం అక్కడే నిర్వహించాలని నిర్ణయించారు.ఈ క్రమంలోనే తాజాగా తానా 24వ సభలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతినిధులు ఆహ్వానం అందజేశారు. జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసానికి వెళ్లిన తానా ప్రతినిధులు ఆయనకు ఆహ్వానపత్రికను అందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో తానా కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ల గంగాధర్, మాజీ అధ్యక్షుడు కోమటి జయరామ్, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్ర సహా పలువురు ఉన్నారు.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని తానా కాన్ఫరెన్స్ నాయకులు కలిసి మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. అలానే ఈ మహాసభలకు ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో ఆయనను కలుసుకున్న తానా ప్రతినిధులు సభ వివరాలను తెలియజేసి, ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఢిల్లీలో కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్ లకు ఆహ్వానం అందజేశారు. ఆ తర్వాత ఎంపీలు పురందేశ్వరి, సీఎం రమేశ్, లావు శ్రీకృష్ణదేవరాయలు, కేశినేని శివనాథ్ తదితరులను కలిసి ఆహ్వానించారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను గుర్తుకు తెచ్చే విధంగా ఈ సంబరాలు జరపడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఈ ఏడాది తరతరాల తెలుగు దనం- తరలివచ్చే యువతరం అనే థీమ్ తో మూడు రోజులపాటు తానా మహాసభలను ఘనంగా నిర్వహించబోతున్నట్లు తానా ప్రతినిధులు వెల్లడించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా మైనారిటీ సోదరులకు కేసీఆర్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న గత 12-13 ఏండ్లుగా ప్రతి ఏటా ఇక్కడ ఇఫ్తార్ విందులో పాల్గొంటున్నానని చెప్పారు. మీకు, నాకు మధ్య ఉన్నది విడదీయరాని బంధమని వ్యాఖ్యానించారు. మైనారిటీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్కూళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో విలీనం చేస్తున్నదని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటివరకు ఈ స్కూళ్లకు ఉన్న మైనారిటీ గుర్తింపు లేకుండా పోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో హోంమంత్రిగా మైనారిటీ వర్గానికి చెందిన మహమూద్ అలీని కేసీఆర్ నియమించి గౌరవం ఇచ్చారని తెలిపారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులను నియమించినా అందులో మైనారిటీ మంత్రి ఉన్నారని.. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 మంది మంత్రులను నియమించినా అందులో ఒక్క మైనారిటీ మంత్రికి కూడా చోటు లేరని విమర్శించారు. మైనారిటీ వారు మంత్రిగా ఉండాలి కదా. ఆ ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలె అని ప్రశ్నించారు.కేసీఆర్ పాలనలో ఎక్కడా గొడవలు లేవు, కానీ ఇవాళ చాలాచోట్ల గొడవలు జరుగుతున్నాయని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది బడ్జెట్‌లో మైనారిటీల కోసం 3 వేల కోట్లు పెట్టింది. కానీ, వెయ్యి కోట్లు మాత్రమే విడుదల చేసిందని అన్నారు. అవి కూడా ఖర్చు చేయలేదు, దీనిపై నేను అసెంబ్లీలో ప్రశ్నించానని తెలిపారు. 40 ఏండ్ల నుంచి అడుగుతున్నా ఇక్కడ మదీనా మసీదు మరమ్మత్తులు చేయలేదని.. కేసీఆర్ హయాంలోనే పనులు చేపట్టారని గుర్తుచేశారు. స్థలం సరిపోకపోతే 10 కోట్ల రూపాయలతో సేకరించమని కేసీఆర్ చెప్పారని అన్నారు. 4 కోట్ల రూపాయలతో మదీనా ఫంక్షన్ హాల్ షాదీఖానా నిర్మాణం చేపట్టారని చెప్పారు. ప్రజ్ఞాపూర్, తూప్రాన్ తో పాటు, జిల్లాలో అంతటా ఖబరస్తాన్ పనులు చేపట్టారని అన్నారు. కేసీఆర్ మంజూరు చేసిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని.. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పనులను తిరిగి ప్రారంభించాలని కోరారు.

# ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు

మొదటిపేజీ తరువాయి



సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉన్నారు.మరోవైపు.. రేవంత్ కేబినెట్‌లో ఆరుగురికి మంత్రి పదవులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్చి 30వ తేదీ ఉగాది. ఈ పండగ నాటికి కేబినెట్ కూర్పును పూర్తి చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్టానం కృత నిశ్చయంతో ఉందని సమాచారం. ఆ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలను ఢిల్లీకి పిలిపించారనే చర్చ సాగుతోంది.ఇంకోవైపు రంగారెడ్డి, హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో చోటు లేదు. దీంతో ఆ యా జిల్లాల్లోని వివిధ సామాజిక వర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఇక నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డితోపాటు పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే వివేక్ పేరు సైతం వినిపిస్తోంది.వాకాటి శ్రీహరి ముదిరాజ్ పేరు వినిపిస్తోంది. అదే విధంగా నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. అయితే ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే.. కేబినెట్‌లో బర్త్ కేటాయిస్తామంటూ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆఫర్ ఇచ్చినట్లు ఓ చర్చ సైతం గతంలో వైరల్ అయింది. ఆయన గెలుపుతో తనకు కేబినెట్‌లో చోటు కన్‌ఫార్మ్ అని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు.అదీకాక.. రాజగోపాల్ రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం వీరంతా ఈ రోజు రాత్రి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు సైతం కేబినెట్‌లో కూర్పు కోసం జరుగుతోన్న చర్చలో వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 25 - 03 - 2025

# మండల పరిధిలో మర్లబాయి తండాలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

గ్రామాలు అభివృద్ధి బిజెపి తోనే సాధ్యందిబిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్

మిడ్జిల్ మండలం మర్లబాయి తండలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**తెలంగాణ సేన :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ గారు మండల పరిధిలో సిసి రొడ్డుపనులు నిర్మించేందుకు కేటాయించిన నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగింది.నరేష్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. కేంద్రం ప్రభుత్వం గ్రామాలకు కేటాయించిన ప్రతి రూపాయి గ్రామపంచాయతీ ఖాతా ద్వారా ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు.లితెలంగాణా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో నడుస్తున్న పథకాలు(పనులు):

(1) ఉచిత రేషన్ బియ్యం
(2) గ్రామీణ ఉపాధి హామీ నిధులు
(3) స్వచ్ఛభారత్ పథకం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం
(4) వీధి దీపాలు
(5)స్మశాన వాటికల నిర్మాణం
(6) డంప్ యార్డ్ ల నిర్మాణం
(7) పల్లె ప్రకృతి వనాలు
(8)సిసి రోడ్ల నిర్మాణం
(9) సైడు కాలువలు
(10) సెగ్రిగేషన్ షెడ్
(11)ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన
(12)ప్రధానమంత్రి
(14) ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (సంవత్సరానికి ?20 లకు రెండు లక్షల ప్రమాద భీమా)
(15)ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (సంవత్సరానికి 436 రూపాయలకు 2 లక్షల బీమా)
(16) ఆడపిల్లల భవిష్యత్తు కొరకు సుకన్య సమృద్ధి యోజన
(16) పీఎం కిసాన్ (సన్న కారు రైతుల కొరకు)
(17) పీఎం కిసాన్ మాన్ ధన్ యోజన
(18) ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన
(19) ప్రధానమంత్రి సంసద్ ఆదర్శ గ్రామ యోజన
(20) రాష్ట్ర రాష్ట్రీయ గ్రామీణ అజీవక మిషన్
(21) ప్రధానమంత్రి జన్ ధన్ యోజన
(22) ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన
(23) ప్రధానమంత్రి ఆవాస్ యోజన
(24) ప్రధానమంత్రి ముద్ర యోజన
(25) అటల్ పెన్షన్ యోజన
(26) రైతులకు ఎరువులపై సబ్సిడీ
(27) బాలింతలకు పౌష్టికాహారం
(28) కరోనా వ్యాక్సిన్
(29) నర్సరీలో మొక్కల పెంపకం
(30) మధ్యాహ్న భోజనం
(31) ఆయుష్మాన్ భారత్
(32) ఈ శ్రమ్ కార్డులు
(33) గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి మరమ్మత్తులకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం (%=ఋూూ)
(34)మిషన్ ఇంద్రధనుష్
(35) మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు
(36)జాతీయ ఉజాల పథకం
(37) పీఎం స్వనిది
(38) గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం రూర్బన్ మిషన్
(39) వాటర్షెడ్ డెవలప్మెంట్ కొరకు ప్రధానమంత్రి కృషి సించాయి యోజన
(40)కేంద్ర ఆర్థిక సంఘం నిధుల ద్వారా నీటి సరఫరా, వాననీటి సంరక్షణ బహిరంగ మలమూత్ర విసర్జన నివారణ లాంటివి చేయడం కోసం
(41) గ్రామాల్లోని డిజిటల్ సేవలు అందించడం కోసం ఈ పంచాయితీ పథకం
(42)రైతులపై అధిక పెట్టుబడి నుండి కాపాడడం కోసం భూసార నాణ్యత పరీక్షలు
(43)పేద విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు
(44) రైతులకు మెరుగైన ఉత్పత్తుల కోసం సాయిల్ హెల్త్ కార్డ్ పథకం
(45) గిరిజనుల సమగ్రాభివృద్ధికి వన బంధు కల్యాణ యోజన
(46) యువత కోసం ప్రధానమంత్రి కౌశల్ యోజన
(47) అంత్యోదయ అన్న యోజన
(48) దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ్ జ్యోతి యోజన
(49) ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షాత్ అభియాన్
(50) అసంఘటిత కార్మికుల కోసం రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన.. సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరుస్తున్నారని ఆయన అన్నారు.వెంకటయ్య మాట్లాడుతూ ... నరేంద్ర మోడీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ప్రపంచ దేశాలు సైతం ఆయన పరిపాలనకు నమో మోదీ అంటున్నాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ నాయకులు ముందుకొచ్చి పోటీచేసి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు.సిసి రోడ్డుపనుల ప్రారంభం కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ భీమయ్య, బుచ్చయ్య, శ్రీను నాయక్, రావుల్ నాయక్, లక్ పతి నాయక్, కాంగ్రెస్ నాయకుడు శంకర్ నాయక్, గణేష్ నాయక్, రాందాస్ నాయక్, గణేష్ నాయక్,విష్ణు నాయక్, లక్మిరాం, కిషన్ నాయక్,రాజ్ కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు బస్తర్ వెళ్ళాలి

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** దండకారణ్యంలోని ఆదివాసీ ప్రజలపై, మావోయిస్టు పార్టీపై భారతప్రభుత్వం కొనసాగిస్తున్న "కగార్" అనే అంతిమ యుద్ధం ద్వారా మావన హననము,రక్తపాతము కొనసాగుతూ భారత ప్రజానీకాన్ని తీవ్రమైన భయకంపితంచేస్తున్నది.సాయుధ హింసను రూపుమాపి స్థిరమైన శాంతి-సయోధ్యను సాధ్యం చేసే దిశగా యుద్ధాన్ని నిలిపివేసి రాజకీయ చర్చలతో శాంతియుత వాతావరణం నెలకోల్పేందుకు ఇరు వైపుల( సీజ్ ఫైర్) కాల్పుల విరమణ పాటించాలనే పిలుపును పౌర సమాజం నుండి ఒత్తిడి తెచ్చే పిలుపును అంచనావేయడం.



**సమావేశం కాన్సెప్ట్ నోట్**


ప్రధానంగా గత ఏడాది జనవరి నుండి దండకారణ్యం యుద్ధ రంగంగా మారిపోయింది. ఎన్ కౌంటర్ల పేరున ఈ దండకారణ్య ప్రాంతం అంటే( చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర ,తెలంగాణ, ఆంధ్రా, ఒడిస్సా బార్డర్ లతో కూడిన దాదాపు 92 వేల 300 చదరపు కిలోమిటర్ల పరిధిలోని ఆటవీ ప్రాంతం. ఇక్కడ 50 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో 2 నుంచి మూడు కోట్ల జనవాసం అంటే ఈ దేశ మూల వాసులున్నారు.ఇక్కడ మావోయిస్టు ఉద్యమం కేంద్రీకరించి ఉందని 2026 మార్చి నాటికి మావోయిస్టు అనేవాడు ఒక్కడు కూడా లేకుండా రూపుమాపడమే లక్ష్యంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించి ఇక్కడ భారత ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. యుద్ధంలో బాగంగా మధ్య భారతంలో దాదాపు లక్ష పైగా వివిధ సాయుధ బలగాలతో ఆపరేషన్ బేస్ క్యాంపుల్ని ఏర్పాటు చేసి ఈ బలగాలపై ఆదారపడి డ్రోణులతో, అధునాతమైన వేపన్స్ తో , నూతన టెక్నాలజీతో దండకారణ్యం లో మావన హననంతో రక్తపు టేర్లు పారిస్తున్న వార్తలు, గ్రామస్థులను పట్టుకొని కాల్చిచంపడం, వాళ్లకు అన్నం పెట్టారని.. సమాచారం ఇస్తున్నారని గ్రామాలకు గ్రామాలను తీసుకపోయి చంపడం, జైళ్లలో నిర్బంధించడం వంటి ఘటనలు, ఈ యుద్ధ భయంలో వేలాది ఆదివాసీ ప్రజలు తమ ఇండ్లను ను ఒదిలి, గుడాలను విడిచి పారిపోతూ నిర్వసితులౌతున్న ఘటనలు రోజువారిగా నిత్యం జరుతున్న వార్తలు గా భయటకు వస్తున్నాయి. మావోయిస్టుల ఏరివేత పేరున భారత దేశ ఎయిర్ ఫోర్స్ సంబంధించిన బలగాలు, సైనికశిక్షణ పేరిట సైన్యం, ఇప్పటికే అర్ధ సైనిక బలగాలు దిగి యుద్ధంను తీవ్రతరం చేస్తున్నాయి. ఇవాళ దండకారణ్యం యుద్ధరంగమే.వేలాది మంది సాయుధ బలగాలతో చూట్టుముట్టడం, అధునాతన ఆయుధాలు, డ్రోణులతో బాంబింగ్ చేస్తూ ఎన్ కౌంటర్ల పేరుతో జరుగుతున్న మారణ హెూమంలో వందాలది మంది చనిపోతున్నారు. చనిపోయిన వారిలో మవోయుస్టు పార్టీ సాయుధ గెరిల్లాలతో పాటు సాధరణ ఆదివాసీ ప్రజలు కూడా ఉంటున్నారని మీడియా ద్వారా అక్కడి ప్రజలు బాహ్య ప్రపంచానికి తెలియజేస్తున్న వార్తలు , అక్కడక్కడ సాయుధ మావోయిస్టు పార్టీ చేస్తున్న ప్రతి దాడుల్లో కూడా పోలీసు జవానులు, చనిపోతున్నారు. ఇన్ ఫార్మర్ల పేరిట సాధారణ ప్రజలు చనిపోతున్నారు. ఇవి దేశంలోని సామన్య ప్రజలను, ప్రజాస్వామిక వాదులను ,లౌకిక వాదులను , బుద్దీ జీవులను కలవరపరుస్తున్నాయి. ఆందోళన గురిచేస్తున్నాయి. భారత రిపబ్లిక్ తన బిడ్డాలను తనే చంపుకోవడం సరైనది కాదని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఇవాళ గుర్తు చేసుకోని ఇరువైపుల జరుగుతున్న మారణ హెూమం, ప్రాణ నష్టంను ఆపేందుకు దేశంలోని వివిధ రంగాల పత్రికా, న్యాయ, మేధావి , సమాజిక, లౌకిక, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున్న గొంతు విప్పాల్సిన అవసరం ఉందని మనం ఏ రాజకీయ పక్షం వైపు కాకుండా నిజాయితీగా దేశంలోని వివిధ వర్గాల ప్రజలను దేశంలో దండకారణ్యంలో జరగుతున్న మారణ హెూమంను తక్షణమే ఆపేందుకు (సీజ్ ఫైర్) కాల్పుల విరమణ పాటించి ఆదివాసీ ప్రజల భద్రతమైన జీవితం గడిపేందుకు ఇరు పక్షాలు కట్టుబడి ఉండాలని ఈ నోట్ విజ్ఞప్తి చేస్తుంది. సాయుధ యుద్ధాన్ని ఆపి రాజకీయ చర్చలు చేయాలని భారత ప్రభుత్వం మరియు సీపీఐ మావోయిస్టు పార్టీకి కొన్ని ప్రతిపాదనలతో పౌర సమాజ సంస్థలుగా ఒక విజ్ఞప్తి పిలుపు నిద్దామని ఒక సమూహిక సమిష్టి ఆలోచన-కార్యచరణ కోసం ఈ సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ప్రజాస్వామిక వాదులు, మేధావులు లోతైన చర్చ కొనసాగిస్తూ మధ్య భారతంలో జరుగుతున్న మారణ హెూమాన్నిఆపడానికి తగిన నిర్ణయాలు చేశారు శాంతి చర్చల కమిటీ.

# 15 మంది వ్యవసాయ కార్మికుల ప్రాణాలు పోవడానికి కారణమైన నిందితులకు శిక్ష

పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఐదువేల జరిమానా

నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు వెలువరించిన తీర్పు

**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 24 :** డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి ,15 మంది వ్యవసాయ కార్మికుల ప్రాణాలు పోవడానికి కారణమైన నిందితులకు, పదేళ్ల కఠిన కారాగార శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధించారు , నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సోమవారం తీర్పు వెల్లడించింది.వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వేములకొండ గ్రామంలో సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, పంటలను వ్యవసాయ సామాగ్రిని మాత్రమే తరలించడానికి ఉపయోగించే ట్రాక్టర్ ను చట్టవిరుద్ధంగా వ్యవసాయ కార్మికులను తరలించడానికి ఉపయోగించడమే కాకుండా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్ ను నడపడం మూలంగా జరిగిన ప్రమాదం చోటు చేసుకుందని, మూసి నది కాలువ నీటిలో మునిగి 15 మంది వ్యవసాయ కార్మికుల ప్రాణాలు పోవడమే కాకుండా, 17 మంది క్షతగాత్రులు కావడానికి కారణమైన సంఘటనగా తెలిపారు. క్రైమ్ నెంబర్ 95/2018 కేసులో నిందితులుఎ 1 గుంటూరు జిల్లా సత్తనపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన చౌదరి కులానికి చెందిన వ్యవసాయదారుడు ఆలూరు



వెంకటనారాయణ తండ్రి వెంకటేశ్వరరావు,( 51)ఎ 2 గుంటూరు జిల్లా పెద్దనందిపాడు మండలం రవిపాలెం గ్రామానికి చెందిన చౌదరి కులానికి చెందిన వ్యవసాయదారుడు ఎ 2) దూళిపాళ్ల నాగేశ్వరరావు, తండ్రి వీరయ్య,( 41 ) లను నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు దోషులుగా నిర్ధారించింది శిక్షలను వెల్లడించారు. వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో యు /ఎస్ 304, 325,324,109 ఐపీసీ, సెక్షన్ 3(2)(వి), 3(1)(సి) ఆఫ్ ఎస్సీ ఎస్టీ చట్టం , వలిగొండ స్టేషన్ ఎస్ సి నెంబర్ 192/2018, ప్రకారం నల్గొండ ఎస్సీ ,ఎస్టి కోర్టు న్యాయమూర్తి ఈ రోజు సోమవారం దోషులుగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితులు 1 కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఐదువేల రూపాయల జరిమానా, ఎ 2 కు ఐదువేల రూపాయల జరిమానా , యు /ఎస్ 181 ఆఫ్ మోటారు వాహనాల చట్టం ప్రకారం శిక్షలు విధించడం తెలిపారు.ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. అఖిల వాదనలు వినిపించారు.

# ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకొండి.

పి కుశ కుమార్ ఎస్సై




**కొత్తగూడ తెలంగాణ సేన :** బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి.కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయి. జాగ్రత్త ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక ఫక్తు వ్యాపారం. ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండి. లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉంది.మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను ఈ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండి. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టప రమైన చర్యలు తీసుకొనబడతాయి. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరని స్థానిక కొత్తగూడా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి కుశకుమార్ తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ కారులు పోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలని చైతన్య బస్సు యాత్ర




**మహబూబాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** మహబూబాద్ జిల్లా కేంద్రంలో పలు జిల్లాలో బస్సు యాత్రలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో చీమ శీను నాయకత్వంలో బస్సు యాత్ర మహబుబాబాద్ జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద అమర వీరుల కు ఘనంగా నివాళులు అర్పించి అంబేడ్కర్ విగ్రహంకు పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది సీమ సీనన్న మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన ఆకాంక్షల నెరవేర్చాలని గత 10సం కాలంలో కేసీఆర్ ఉద్యమకాలను పట్టించుకోలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చీమ సీను మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రంజిత్ రాష్ట్ర నాయకులు చిత్తారి సోమన్న జిల్లా నాయకులు ముద్ద వేంకటేశ్వర్లు శ్రీనివాస్ రెడ్డి నారాయణ సింగ్ శంతన్ రమారజ్ క్రిష్ణ ముర్తి.తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అంక్షరెడ్డి



**సిద్దిపేట, తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట నుండి రాజ్ భవన్ వరకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర సోమవారం హైదరాబాద్ చేరుకుంది, ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ జీత భత్యాలు పొందుతూ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడాన్ని నిరసిస్తూ రాజ్ భవన్, గవర్నర్ కార్యాలయంలో సిద్దిపేట నుండి పాదయాత్రగా వెళ్లి వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు, గత 15 నెలలుగా కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు కనిపించడం లేదని, ఇక్కడి సమస్యలు పరిష్కరించడం లేదని, సుమారు రూ 58 లక్షల జీతభత్యాలు పొంది నియోజకవర్గ ప్రజలను పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ను బర్తరఫ్ చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, న్యాయవాది సాజిద్ బేగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 13 న తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం

తెలంగాణ నలుమూలల నుంచి తరలి రండి - పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏప్రిల్ 13 న ఉదయం 10 గం. ల నుంచి నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్ ను టి యు జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, స్టేట్ జెనరల్ సెక్రటరీ తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి, కోశాధికారి చర్చల చంద్రన్న ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య, మహిళా ఉద్యమకారుల వేదిక కోతి మాధవి, విద్యార్థి ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు కంచర్ల భద్రి, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్ర ప్రసాద్, ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డోలక్ యాదగిరి, వేముల యాదగిరి, మార్వాడి సుదర్శన్, బోగే పద్మ పి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్ లు సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మద్దతుతో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్, తెలంగాణ సోషల్ మీడియా ఫోరమ్,తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలంగాణ కేబుల్ ఛానల్ రిపోర్టర్స్ అసోసియేషన్, డెమోక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్(3/2023) తదితర సంఘాల భాగస్వామ్యం తో జర్నలిస్ట్ సమ్మేళనం కార్యక్రమం ను నిర్వహించడం జరుగుతుందని. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్ట్ లు పాల్గొని ఈ సమ్మేళనం విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# అందే సరోజన కుటుంబానికి అండగా బిజెపి పార్టీ



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై పది వేలు రూపాయల ఆర్థిక సహాయం చేసిన డా" రాణా ప్రతాప్ రెడ్డి ఖానాపూర్ మండలం మంగళవారిపేట్ గ్రామానికి చెందిన లిఅందె సరోజన లి ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై లిపది వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, అధ్యక్షులు ఆకుల హేమంత్ నార్లపురం పాపయ్య కలకోటి సహదేవ్ ఎర్ర కళ్యాణి షేక్ ఖలీల్ అందె నాగార్జున అందె రాము అందె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇలియాస్ సహకారంతో ముస్లింలకు నిత్యావసర సరుకుల



**భువనగిరి ,తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 24 :** సామాజికవేత్త యువ నాయకుడు, మహమ్మద్ ఇలియాస్ సహకారంతో ముస్లింలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు పట్టణంలో తారక రామ్ నగర్ లో మహమ్మద్ మునీర్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల కిట్ల ను అందజేసేందుకు సహకరించిన మహమ్మద్ ఇలియాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .తారకరామా నగర్ మైనార్టీ సోదరులు. ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమం చేయాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించండి

అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 24 :** వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 43, మున్సిపాలిటీ 3, జిల్లా పంచాయతీ శాఖ 3, గ్రామీణాభివృద్ధి శాఖ 2,దేవాదాయ శాఖ , సంక్షేమ , లేబర్, వ్యవసాయ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జనరల్ బాడీ మీటింగ్




**సిద్దిపేట, తెలంగాణ సేన న్యూస్ :** సెయింట్ మాజ్ స్కూల్, మలక్ పేట్, హైదరాబాద్ లో టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలతో జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి పాల్గొనడం జరిగింది.మరియు టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట్ జిల్లా ఆఫీలియేషన్ కూడా తీసుకోవడం జరిగింది.ఈ సందర్బంగా మాస్టర్ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిణీ, విద్యార్థులు, యువకులు మీరు నేర్చుకున్న ఓలంపిక్ రికాగ్నైస్డ్ టైక్వాండో విద్యకు సంబంధించిన సర్టిఫికెట్ మీయొక్క భవిష్యత్తులో ఉపయోగపడుతుంది.కావున ఈ క్రీడని ప్రతి ఒక్కరు తప్పకుండా నేర్చుకోవాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్టేట్ జనరల్ సెక్రటరీ వాహజ్ అలీ, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ, స్టేట్ ట్రెజరర్ మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో భార్యాభర్తలను హత్య చేసిన నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష

భువనగిరి పి డి జె కోర్టు లో నిందితుడికి శిక్ష విధింపు



**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 24 :** క్షణికావేశంలో భార్యాభర్తలను హత్య చేసిన కేసులో నిందితుడికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష విధిస్తూ, భువనగిరి పిడిజె కోర్టు సోమవారం తీర్పు వెల్లడించింది.భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు వివరాల ప్రకారం ఒకే వీధిలో నివాసం ఉంటూ, మృతుడు పెంచుకుంటున్న గొర్రెల మంద ఆ వీధిలో వెళ్లే సమయంలో వెలువడుతున్న దుమ్ము, ధూళి కారణంగా తరచుగా గొడవలు జరుగుతున్న క్రమంలో , క్షణికావేశంలో సదరు మృతుడి మీద అకస్మాత్తుగా దాడి చేసి, అడ్డుకో బోయిన భార్యను చంపిన సంఘటన క్రైమ్ నెంబర్ 336/2023 కేసులో నిందితుడు జిల్లాలోని భువనగిరి పట్టణంలోని యాదవ కులానికి చెందిన రసాల రాజమల్లు తండ్రి కీ శే మల్లయ్య, (42 ) భువనగిరి పి డి జె కోర్టు దోషిగా నిర్ధారించింది. భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో యు/ఎస్ 302 ఐపిసి, భువనగిరి రూరల్ స్టేషన్ ఎస్ సి నెంబర్ 70/2024, ప్రకారం భువనగిరి పి డి జె కోర్టు న్యాయమూర్తి సోమవారం నిందితుడిని దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి యు /ఎస్ 304 ఐపిసి ప్రకారం 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , 20 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసరెడ్డి వాదనలు వినిపించారు.

## ప్రోటీన్లు అంటే నాన్‌వెజ్ మాత్రమే కాదు ఈ పండ్లను కూడా తినవచ్చు



ప్రోటీన్లు ఉండే ఆహారాలు అంటే సహజంగానే చాలా మందికి పప్పు దినుసులతోపాటు చికెన్, మటన్ వంటి నాన్ వెజ్ ఆహారాలు గుర్తుకు వస్తాయి. ఈ క్రమంలోనే మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ ప్రోటీన్లు ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ప్రోటీన్లు మనకు అందే స్థూల పోషకాల జాబితాకు చెందుతాయి. అంటే వీటిని ఎక్కువ మొత్తంలో రోజూ తీసుకోవాల్సి ఉంటుందన్నమాట. అందులో భాగంగానే చాలా మంది పప్పు దినుసులతోపాటు నట్స్, నాన్ వెజ్ వంటలను తరచూ తింటుంటారు. వీటిని తింటే మన శరీరానికి కావల్సిన ప్రోటీన్లు లభిస్తాయి. అయితే మీకు తెలుసా.. కొన్ని రకాల పండ్లలో కూడా మనకు ప్రోటీన్లు లభిస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకున్నా మనం ప్రోటీన్లను పొందవచ్చు. ప్రోటీన్లు మనకు రోజుకు ఒక కిలో బరువుకు 0.8 గ్రాముల మేర అవసరం అవుతాయి.

### ఎంత మేర ప్రోటీన్లు అవసరం..?

అంటే సుమారుగా 50 కిలోలు ఉన్న వ్యక్తి 40 గ్రాముల మేర ప్రోటీన్లను రోజూ తినాల్సి ఉంటుందన్నమాట. ఇక మనకు ప్రోటీన్లు అధిక లభించే పండ్లలో జామ పండ్లు కూడా ఒకటి. జామ పండ్లలో ప్రోటీన్లు సమృద్ధిగానే ఉంటాయి. ఒక మీడియం సైజ్ జామ పండును తినడం వల్ల మనకు సుమారుగా 4.2 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. దీంతోపాటు జామ పండ్లలో విటమిన్ సి కూడా సమృద్ధిగానే ఉంటుంది. అలాగే ఫైబర్ కూడా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. కనుక జామ పండ్లను తింటుంటే ప్రోటీన్లు మనకు సమృద్ధిగా లభిస్తాయి. అలాగే పనస పండ్లలోనూ ప్రోటీన్లు అధికంగానే ఉంటాయి. ఒక కప్పు పనస పండ్లను తినడం వల్ల మనకు సుమారుగా 2.8 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ పండ్లలో పొటాషియం, విటమిన్ బి6 కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి కండరాల పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడును యాక్టివ్‌గా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక పనస పండ్లను కూడా మనం తరచూ తినవచ్చు.

### కివీ పండ్లలో..

కివీ పండ్లను తినడం వల్ల కూడా మనం ప్రోటీన్లు పొందవచ్చు. ఒక కప్పు కివీ పండ్లను తినడం వల్ల మనకు సుమారుగా 2.1 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ పండ్లలో ప్రోటీన్లతోపాటు విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కివీ పండ్లను తింటే మన శరీరంలో పలు ఎంజైమ్‌లు సైతం ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతోపాటు కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.

### దానిమ్మ గింజలు..


ఒక కప్పు దానిమ్మ గింజలను తినడం వల్ల మనకు సుమారుగా 1.5 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. దానిమ్మ పండ్లను కూడా ప్రోటీన్లకు మంచి వనరుగా చెప్పవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల అనేక యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్ లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఒక కప్పు అరటిపండును తింటే మనకు సుమారుగా 1.3 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. అరటి పండ్లు మనకు తినేందుకు అనువుగా ఉంటాయి. వీటి ద్వారా మనకు అనేక పోషకాలు సైతం లభిస్తాయి. అరటి పండ్లలో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కండరాలకు మరమ్మత్తులు చేస్తాయి. శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి. దీంతో మనం ఆరోగ్యంగా ఉంటాం.

### చెర్రీ పండ్లు..

ఒక కప్పు చెర్రీ పండ్లను తినడం వల్ల మనకు సుమారుగా 1 గ్రాము మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ పండ్లను తింటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి వాపులను తగ్గిస్తాయి. రోజూ ఈ పండ్లను తినడం వల్ల మైండ్ కూడా రిలాక్స్ అవుతుంది. నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఇలా పలు రకాల పండ్లను తినడం వల్ల కూడా మనం ప్రోటీన్లను పొందవచ్చు. ప్రోటీన్లు పొందాలంటే కేవలం నాన్ వెజ్ ఆహారాలను మాత్రమే తినాల్సిన పనిలేదు.

## ఈ ప్రకృతి విడిది మనమూ బుక్ చేసుకోవచ్చు





పల్లెటూరి వాసన తెలియకుండా పెరిగిందామె! కానీ, ఇప్పుడు పల్లెదనాన్ని పరిచయం చేస్తూ ఆంత్రప్రెన్యూర్‌గా రాణిస్తున్నది. ప్రకృతి ఆరాధకుడైన తన భర్త కలలను సాకారం చేస్తూ.. ఆతిథ్య రంగంలోకి అడుగుపెట్టింది. పచ్చని పొలాలు, పండ్ల తోటల నడుమ మండువా లోగిలి నిర్మించి.. అతిథులకు ఆహ్వానం పలుకుతున్నది. పశుపక్ష్యాదుల పలకరింపులతో అలరారే ఈ సంప్రదాయ గృహాన్ని జాయ్‌ఫుల్ వీకెండ్ డెస్టినేషన్‌గా నిలిపింది. పంటపొలాలు లేనివాళ్లు, పల్లెలకు దూరంగా వచ్చినవాళ్లు.. వారాంతంలో ఇక్కడికి వచ్చి ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. ఏనాడూ పల్లె వాతావరణం తెలియని ఆమె.. పట్నవాసులకు గ్రామీణ వాతావరణాన్ని అందిస్తున్నది. వ్యవసాయ క్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మలిచిన గ్రీన్ ఎకర్స్ వ్యవస్థాపకురాలు తల్లా అనిత స్టార్టప్ స్టోరీ ఆమె మాటల్లోనే. నేను పుట్టింది హైదరాబాద్‌లో. ఇక్కడే పెరిగాను. ఏనాడూ సిటీ దాటింది లేదు. పల్లెటూరు ఎలా ఉంటుందో కూడా తెలియదు. ఉద్యోగరీత్యా కొన్నాళ్లు అమెరికాలో ఉన్నాం. మా ఆయన తల్లా వెంకటేశ్వర్‌కు వ్యవసాయం అంటే చాలా ఇష్టం. ఆయనతో కలిసి వ్యవసాయక్షేత్రంలోకి అడుగుపెట్టాను. అదే గ్రీన్ ఎకర్స్ వీకెండ్ హోమ్‌కు బీజం వేసింది. 1999లో సన్నిహితులతో కలిసి కొనుగోలు చేసిన ఐదు ఎకరాల భూమిలో ఆర్గానిక్ వ్యవసాయం మొదలుపెట్టాం. అలా గ్రీన్ ఎకర్స్ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఆర్గానిక్ ఫార్మింగ్ చేసినా అంతగా గిట్టుబాటు కాలేదు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్న క్రమంలో గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే ఆలోచన వచ్చింది. అలా పదేండ్ల కిందట మా వ్యవసాయ క్షేత్రంలో అర ఎకరం విస్తీర్ణంతో తాతలనాటి మండువా ఇల్లు కట్టించాం. చుట్టూ ఆరు ఎకరాల్లో తోటలు పెంచి వీకెండ్ డెస్టినేషన్ హోమ్‌గా దీనిని తీర్చిదిద్దాం. నిత్యం బిజీగా ఉంటూ, ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా కలుసుకోవడానికి ఓ అందమైన వేదిక ఇది. మా ఆయన సహకారంతో మా వ్యవసాయక్షేత్రాన్ని ఎకో ఫ్రెండ్లీ విహార కేంద్రంగా మలిచాను.

**ఇల్లే అర ఎకరం**

కేరళ, కొచ్చి లాంటి ప్రాంతాలను సందర్శించినప్పుడు అక్కడ కనిపించే మండువ లోగిళ్లు నాకెంతో నచ్చాయి. వాటిని ఆదర్శంగా తీసుకొని దీనిని రూపకల్పన చేశాను. వీకెండ్‌లో సరదాగా పంటపొలాలు, పచ్చని చెట్ల నడుమ స్వచ్ఛమైన ప్రాణవాయువుతో పునరుత్తేజం కలిగించే ఫార్మ్ స్టే హోమ్ నిర్మాణం కోసం ఎంతగానో అధ్యయనం చేశాను. ఎన్నో పర్యాటక ప్రాంతాలను సందర్శించి అరుదైన కళాకృతులు సేకరించా. నిర్మాణ శైలిలోనూ ప్రత్యేకత కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నా. కనుచూపు మేరలో చిక్కటి పచ్చదనంతో దీనిని తీర్చిదిద్దాం. అర ఎకరంలో విస్తరించిన ఈ ఇంట్లో ఆరు పడకగదులు, విశాలమైన సిట్ అవుట్, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేశాం. ఒకసారి గ్రీన్ ఎకర్స్‌లో అడుగుపెడితే.. ప్రపంచాన్ని మర్చిపోయి సరదాగా కాలం గడిపేయొచ్చు.

**01. పసందైన విందు**

యాంత్రిక జీవనంతో పోటీపడుతూ బంధాలకు దూరమైన ఎంతోమంది ఈ పచ్చని పొలాలు, పక్షుల రాగాల నడుమ సేదతీరుతున్నారు. కాంక్రీట్ జంగిల్‌లో బతుకుతున్న ఈ తరానికి మన మూలాలను పరిచయం చేయాలన్న మా సంకల్పం దీంతో నెరవేరింది. గ్రీన్ ఎకర్స్ చుట్టూ పది ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సేంద్రియ విధానంలో పంటలు సాగు చేస్తున్నాం. ఇక్కడ పండించిన వాటినే అతిథులకు భోజనంగా అందిస్తున్నాం. గ్రీన్ ఎకర్స్‌కు ఒకసారి వచ్చిన వారంతా మళ్లీ మళ్లీ రావడానికి ఉత్సుకత చూపుతున్నారు. పంట పొలాల మధ్య హాయిగా కాలం గడుపుతున్నారు. హైదరాబాద్‌తోపాటు బెంగళూరు నుంచి కూడా గ్రీన్‌ఎకర్స్‌లో గడిపేందుకు ఔత్సాహికులు వస్తున్నారు. విదేశాల్లో స్థిరపడి, స్వదేశానికి వచ్చినవాళ్లు%ూ% తమ బంధువులతో ఇక్కడ గెట్ టుగెదర్ జరుపుకొంటున్నారు.

### అచ్చెరువొందేలా..


ఈ స్టే హోమ్ నిర్మాణ శైలి ప్రత్యేకంగా ఉంటుంది. దీనికోసం దక్షిణ భారతంలో కొన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, అక్కడ నుంచి పురాతన ఫర్నీచర్ సేకరించాను. ఈ లోగిలిలో కిటికీలు, ప్రధాన ద్వారాలు, తలుపులు, స్తంభాలన్నీ కూడా వంద సంత్సరాల కిందట డిజైన్ చేసినవాటి శైలిలో ఉంటాయి. ఇంటి ఆవరణ, పరిసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. పిల్లగాలికి ఊగుతూ చిన్నారులను జోలపుచ్చే ఊయలలు, నులక మంచాలు, పడుకునేందుకు పెద్ద పీటలు ఇలా ఇక్కడున్నవన్నీ అచ్చెరువొందిస్తాయి. యూఎస్‌లో స్థిరపడిన మా పిల్లలు కరోనా సమయంలో ఇక్కడికి వచ్చారు. మూడు నెలలు గ్రీన్ ఎకర్స్‌లో మేమంతా హాయిగా గడిపాం. అదే ఆనందాన్ని నాతోపాటు మరెన్నో కుటుంబాలకు అందిస్తున్నాను. ఇంతకీ మా గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే హోమ్ ఎక్కడున్నది చెప్పలేదు కదూ! తెలంగాణలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట క్షేత్రానికి దగ్గర్లో, కూనురు గ్రామ సమీపంలో ఈ ప్రకృతి నిలయం ఉంది.

# హిమాచల్‌ను ముంచిన కాంగ్రెస్ గ్యారెంటీలు



భారతీయ జనతా పార్టీ పాలనలో ఆగమాగమైన హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీల కారణంగా మరింత సంక్షోభంలోకి కూరుకుపోయింది. దీంతో ఆ రాష్ట్రం పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారైంది. సుఖ్‌విందర్ సింగ్ సుఖూ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ గద్దెనెక్కి రెండేండ్లు కూడా పూర్తికాకముందే ఆ రాష్ట్రం దివాలా దిశగా సాగుతున్నది. ఎలాగైనా హిమాచల్‌ప్రదేశ్ పీఠమెక్కాలనుకున్న కాంగ్రెస్ పార్టీ 2022లో జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 10 గ్యారెంటీలను గుప్పించింది. ఆ గ్యారెంటీలకు ఆకర్షితులైన హిమాచల్ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఎన్నో ఆశలతో ఊరిస్తూ అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ వారి ఆశలను అడియాశలు చేసింది. అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమైన ఈ గ్యారెంటీల్లో ఇప్పుడు ఏ ఒక్కటీ అమలుచేయడం లేదు. వారంటీ లేని గ్యారెంటీలను నమ్మిన అక్కడి ప్రజలు నట్టేట మునిగారు. దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున ఉన్న హిమాచల్ భవన్‌ను అటాచ్ చేస్తూ హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు నవంబర్ 18న ఉత్తర్వులు జారీచేసింది. సెలీ జల విద్యుత్తు కేంద్రానికి సంబంధించిన రూ.150 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశా లు జారీచేసింది. ఆ మరుసటి రోజే టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నేతృత్వంలో నష్టాల్లో నడుస్తున్న 18 హోటళ్లను మూసివేయాలని ఆ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆ హోటళ్లను హైకోర్టు 'తెల్ల ఏనుగులు'గా అభివర్ణించడం గమనార్హం. అంతేకాదు, రిటైర్డ్ ఉద్యోగుల కు రావాల్సిన బకాయిలను సదరు కార్పొరేషన్ చెల్లించకపోవడం ప్రభుత్వ అసమర్థతేనని హైకో ర్టు దుయ్యబట్టింది. సుఖూ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ పాలనా వైఫల్యాలు పరాకాష్ఠకు చేరాయనడానికి ఈ ఘటనలే నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు హిమాచ ల్‌కు గుదిబండగా మారాయి. కాంగ్రెస్ పాలకుల అసమర్థత కారణంగా ఆ రాష్ట్ర ఆర్థిక వనరులు పెరగడం గ్యారెంటీల పేర అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అప్పులు చేసుకుంటూ పోతున్నది. అయినా గ్యారెంటీలను నెరవేర్చలేదు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) పునరుద్ధరణ, ఐదు లక్షల ఉద్యోగాల కల్పన, మహిళలకు నెల నెలా రూ.1,500 ఆర్థిక సాయం, 300 యూని ట్ల వరకు ఉచిత విద్యుత్తు, యువత కోసం రూ.680 కోట్ల స్టార్టప్ ఫండ్, ప్రతి నియోజకవర్గంలో నాలుగు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు, మొబైల్ క్లినిక్‌ల ఏర్పాటు ద్వారా గ్రామాల్లో ఉచి త వైద్యం లాంటి గ్యారెంటీల వర్షం కురిపించిం ది. అయితే, వీటిలో ఏ హామీ అమలుకు నోచుకోలేదు. ఒకటీ, అరా అమలుచేసినా అవి కూడా కోతలు, కొర్రీలతోనే అసంపూర్తిగా మిగిపోయా యి. ఓపీఎస్ పునరుద్ధరణ హామీని ఎప్పుడో గాలికి వదిలేసింది. మహిళలకు ఇస్తామన్న రూ.1,500 భృతి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఈ హామీని అమలుచేస్తే రాష్ట్ర ఖజానాపై ఏటా రూ.800 కోట్ల భారం పడుతుంది. దీనినుంచి తప్పించుకునేందుకు సుఖూ సర్కార్ విఫలయత్నం చేస్తున్నది. ఈ పథకానికి మొత్తం 7.88 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. 28,249 మంది మహిళలను మాత్ర మే అర్హులుగా గుర్తించింది. అక్టోబర్‌కు సంబంధించి రూ.91.62 లక్షలు మాత్రమే అందజేయడం గమనార్హం. 300 యూనిట్ల వరకు ఉచి త విద్యుత్తు ఇస్తామన్న కాంగ్రెస్ పాలకులు అం దుకు ప్రజలపై భారం చార్జీలను పెంచడమే కాకుండా, జల విద్యుత్తు కేంద్రాల ద్వారా ఉత్పత్తి అయ్యే కరెంట్‌ను వాడుతున్న వినియోగదారులపై సెస్ వేయాలని యోచిస్తున్నది. తద్వారా ప్రజల నుంచి ఏటా రూ.2-3 వేల కోట్ల వరకు వసూలు చేయాలన్నది ప్రభు త్వ పన్నాగం. అంతేకాదు, 125 యూనిట్ల లోపు విద్యుత్తు వాడే కుటుంబాలకు ఇస్తున్న రాయితీని నిలిపివేసి ఏటా రూ.200 కోట్ల నిధులను మిగిల్చుకోవాలనేది ఇంకో కుటిలయత్నం. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచకుండా పథకాలు నిలిపివేసి తద్వారా మిగిలే నిధులను ఆదాయం గా చెప్పుకుంటుండటం విడ్డూరం. ఉద్యోగాల విషయంలోనూ అట్లాగే వ్యవహరించింది. ఆర్థిక వనరులను పెంచే విషయమై కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన లేకపోవడంతో పన్నుల పెంపు, కొత్త పన్నులు తీసుకురావడంపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నది. సీఎం సుఖూ తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి పరిశ్రమలు, గృహ విద్యుత్తు వినియోగదారులకు సబ్సిడీలను నిలిపివేయడం లాంటి చర్యలకు ఉపక్రమించేందుకు యత్నిస్తున్నారు. పర్యావరణం, పాల సెస్ విధించాలని చూస్తుండటం హేయనీయం. అంతేకాదు, సుఖూ సర్కార్ దేశంలో ఎక్కడాలేని విధంగా టాయిలెట్ ట్యాక్స్‌ను తీసుకురావాలనీ ప్రయత్నిస్తున్నది. అయితే ప్రజల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో సుఖూ తోక ముడవక తప్పలేదు. హిమాచల్‌ప్రదేశ్ జనాభా 77.56 లక్షలు కాగా.. ఒక్కో నెత్తిపై రూ.1.17 లక్షల అప్పు ఉన్న ది. 2018లో ఆ రాష్ట్ర అప్పులు రూ.47,906 కోట్లు ఉంటే, ప్రస్తుతం ఆ సంఖ్య రూ.86,589 కోట్లకు చేరుకున్నది. రెండేండ్లలోనే సుఖూ సర్కా ర్ రూ.22 వేల కోట్లకు పైగా అప్పు చేసింది. అవి చాలవన్నట్టు రూ.2,810 కోట్ల అప్పు పెన్షనర్స్ వెల్ఫేర్ నుంచి తీసుకున్నది. అయితే, ఈ సొమ్మంతా ఎటుపోతున్నదనేది ప్రశ్నార్థకం. భారీగా తెస్తున్న ఈ అప్పులకు లెక్కాపత్రమూ లేదు. హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం ఖర్చుచేసే ప్రతి రూ.100లో రూ.25 జీతభత్యాలకు, రూ.17 పెన్షన్లకు, రూ.11 వడ్డీలకు, రూ.9 తిరిగి చెల్లించే అప్పులకు, రూ.10 గ్రాంట్ల రూపంలో పోతున్నా యి. ఈ లెక్కన మూలధన వ్యయం, ఇతర ఖర్చులకు రూ.28 మాత్రమే రాష్ట్ర ఖజానాలో మిగులుతున్నాయి. ఈ లెక్కలన్నీ స్వయంగా సీఎం సుఖూ అసెంబ్లీ సాక్షిగా వెల్లడించారు. కేంద్రం ఇప్పటికే జీఎస్టీ పరిహారాన్ని నిలిపివేయడంతో ఖజానాకు రూ.2,500-3,000 కోట్ల మేర గండిపడింది. ఈ నేపథ్యంలో 2025-2026 ఆర్థిక సంవత్సరంలో హిమాచల్ ప్రభుత్వానికి అసలైన సవాలు ఎదురుకానున్నట్టు ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సుఖూ నిర్వాకం వల్ల హిమాచల్‌లో ఆర్థిక అత్యయిక స్థితి విధించే దుస్థితి దాపురించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీల కారణంగానే ఇప్పుడు హిమాచల్ రోడ్డున పడ్డది. ఒక్క హిమాచల్ మాత్రమే కాదు, కాంగ్రెస్ పాలి త రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలు కూడా పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయాయి. సుఖూకు, రేవంత్‌కు పెద్దగా వ్యత్యాసం లేదని చెప్పడంలో ఏ మాత్ర సంశయం అక్కరలేదు. కాంగ్రెస్ పాలనలో అధ్వాన్నస్థితికి చేరిన హిమాచల్‌ప్రదేశ్‌ను చూస్తుంటే.. మన తెలంగాణ కూడా అధఃపాతాళంలోకి వెళ్తున్న దృశ్యం కండ్లముందు సాక్షాత్కరిస్తున్నది.

# వనితా.. నీవెక్కడ?



అగ్రరాజ్యమైన అమెరికాలో ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికలు ఎన్నో ప్రశ్నలకు, అనేక సందేహాలకు కేంద్ర బిందువుగా నిలిచాయి. చివరి నిమిషం వరకు సర్వశక్తులొడ్డి పోరాడిన నల్ల కలువ కమలా హ్యారిస్ ఓటమి వెనుక పైకి కనిపించని కారణాలెన్నో ఉన్నాయన్న విషయం ఈ ఎన్నికల ద్వారా మనకు అవగతమైంది. వ్యవస్థీకృతమైన లింగవివక్ష, పురుషాధిక్య రాజకీయ వ్యవస్థ, మహిళా నాయకత్వం పట్ల చిన్నచూపు లాంటి అంశాలు కమలా హ్యారిస్ ఓటమికి ప్రత్యక్షంగా దోహదపడ్డాయి. రాజకీయ అర్హత, పరిపాలనా అనుభవం, విద్యార్హతల వంటి అనేక అంశాలను దాటుకొని అధ్యక్ష రేసులో నిలిచిన కమలా హ్యారిస్‌పై లింగవివక్ష పైచేయి సాధించింది. కమలా హ్యారిస్ ఓటమి ఆమె వ్యక్తిగతం కాదు. అది ప్రపంచంలోని యావత్ మహిళా లోకానిది. ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి, అభ్యుద య భావాలకు నిలయమని చెప్పుకునే అమెరికాలో ఒక మహిళ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించేందుకు, వైట్‌హౌజ్‌లో అడుగు పెట్టేందుకు ఆపసోపాలు పడుతుండటం దేనికి సంకేతం? అమెరికా రాజకీయాల్లో మహిళలు ఏం సాధించలేదని కాదు, ప్రజాప్రతినిధులుగా మహిళామణులు ఎంతో మంది తమ పదవులకు వన్నె తీసుకువచ్చారు. కానీ, అధ్యక్షురాలి పీఠం మాత్రం వారికి అందని ద్రాక్షగానే మిగులుతున్నది. ఇప్పటివరకు ఒక్క మహిళ అధ్యక్షురాలిగా ఎన్నిక కాకపోవడం యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. ఒక మహిళను తమ దేశ అధ్యక్షురాలిగా అమెరికా ప్రజలు ఎందుకు ఇష్టపడటం లేదు. ఇది మహిళా నాయకత్వం పట్ల వారికున్న అశక్తతకు నిదర్శనంగానే చెప్పవచ్చు. మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునే అవకాశాన్ని అమెరికా రెండుసార్లు కోల్పోయింది. 2016లో హిల్లరీ క్లింటన్, 2024లో కమలాహ్యారిస్ చివరి వరకు పోరాడి ఓటమి పాలయ్యారు. వారి ఓటమికి ప్రధాన కారణం లింగ వివక్షే. ప్రపంచ పెదన్నగా పిలిచే అమెరికాలో లింగ వివక్ష నేటిది కాదు. అన్ని దేశాల్లో వలె 1920 వరకు అమెరికాలో కూడా మహిళలకు ఓటు హక్కు లేదు. సుసాన్ బీ ఆంథోని నాయకత్వంలో జరిగిన ఉద్యమ ఫలితంగా అమెరికా మహిళలకు ఓటు హక్కు లభించింది. ఆ తర్వాత అనేక మంది నారీమణులు ప్రజాప్రతినిధులయ్యారు. మొదటి మహిళా స్పీకర్‌గా నాన్సీ ఫెలోసీ రికార్డు సృష్టించారు. ఈ క్రమంలోనే హిల్లరీ క్లింటన్, కమలా హ్యారిస్ అధ్యక్ష పీఠం కోసం పోటీ పడే స్థాయికి ఎదిగారు. అయితే, పురుషాధిక్యత, లింగవివక్ష కారణంగా వారు విజయతీరాలకు చేరలేకపోయారు. అయితే, అమెరికాతో పోలిస్తే ఆసియా ఖండంలో, ప్రత్యేకించి దక్షిణాసియాలో పరిస్థితులు కాస్త మెరుగ్గా ఉంటాయనే చెప్పుకోవాలి. ఈ ప్రాంతానికి చెందిన చాలామంది మహిళలు తమ దేశాధినేతలుగా సేవలందించారు. భారత్‌లో ఇందిరాగాంధీ, శ్రీలంకలో సిరిమావో బండారనాయకే, పాకిస్థాన్‌లో బెనజీర్ భుట్టో, బంగ్లాదేశ్‌లో ఖలేదా జియా, షేక్ హసీనా, మయన్మార్‌లో ఆంగ్‌సాన్ సూకీ ఆయా దేశాధినేతలుగా రాణించారు. ఇక మన దేశం విషయానికి వస్తే.. దేశ రాజకీయాల్లో ఎంతోమంది మహిళలు తమదైన ప్రత్యేక ముద్ర వేశారు. 1925లో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సరోజినీ నాయుడు ఎన్నిక కావడంతో మొదలైన ఈ ప్రస్థానం ఇప్పటికీ నిరాటంకంగా కొనసాగుతున్నది. అయితే, ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది మాత్రం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గురించి. ఆమె మన దేశ ఏకైక మహిళా ప్రధాని. ఆమె మరణం తర్వాత ఇప్పటివరకు మరో మహిళ ప్రధాని పీఠాన్ని అధిరోహించలేదు. నందినీ సత్పతి, జయలలిత, మాయావతి, మమతా బెనర్జీ, సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, తాజాగా మర్లేనా ఆతిశీ ముఖ్యమంత్రులుగా రాణించినప్పటికీ ప్రధాని స్థాయికి మాత్రం చేరుకోలేకపోయారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక మంది మహిళలు పాల్గొన్నప్పటికీ అవకాశాలు మాత్రం కొందరికే దక్కాయి. పితృస్వామ్య రాజకీయ వ్యవస్థ ఉండటమే అందుకు ప్రధాన కారణం. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా పురుషాధిక్యతే కొనసాగుతున్నది. మహిళల సామర్థ్యాన్ని కూడా పురుషులే నిర్ణయిస్తుండటంతో అతివలు ఇప్పటికీ వివక్షకు గురవుతునే ఉన్నారు. అయితే, మన దేశంలో జాతీయోద్యమం మొదలు తెలంగాణ సాయు ధ పోరాటం, తొలి దశ, మలి దశ తెలంగాణ ఉద్యమాల్లో పురుషులతో దీటుగా మహిళలు కదం తొక్కారు. కానీ, రాజకీయ అవకాశాలు మాత్రం పురుషులకే ఎక్కువగా లభించాయి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వల్ల పరిస్థితి కొంతవరకు మెరుగైనప్పటికీ ఇంకా మహిళలు స్వతంత్రంగా బాధ్యతలు నిర్వర్తించే పరిస్థితులు లేవు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలుగా మహిళలు ఎన్నికవుతున్నా.. వారిని నామమాత్రంగా చూపిస్తూ భర్తలే ఆధిపత్యం చెలాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత పార్లమెంట్ మహిళా బిల్లును ఆమోదించడం శుభ పరిణామం. ఈ బిల్లు అమల్లోకి వస్తే చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు దక్కుతాయి. మహిళలకు హక్కుగా దక్కాల్సిన సీట్లను వారికే రాజకీయ పార్టీలు కచ్చితంగా కేటాయించాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే 2025లో జనగణన చేయనున్న కేంద్ర ప్రభుత్వం 2026లో డీలిమిటేషన్ ప్రక్రియను షురూ చేయనున్నదనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మహిళామణులు సంసిద్ధంగా ఉండాలి. ప్రతి అవకాశాన్ని ఒక మెట్టుగా మలుచుకొని అతివలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. రాబోయే శాసనసభ ఎన్నికల నాటికి మహిళలు మానసికంగా దృఢంగా తయారవ్వాలి. రాజకీయంగా బలోపేతమవ్వాలి. ప్రతి పురుషుని విజయం వెనుక మహిళే ఉంటుందని అనాదిగా పెద్దలు చెప్తూనే ఉన్నారు. అలాంటి మహిళను ముందువరుసలో నిలబెట్టేందుకు పురుషాధికత్య, లింగవివక్షలు ఎందుకు అడ్డు వస్తున్నాయో అర్థం కాని స్థితి యావత్ ప్రపంచంలో నెలకొన్నది. ఇకనైనా ఆ స్థితి కనుమరుగు కావాలి. అందుకు అగ్రరాజ్యమైన అమెరికానే కాదు, ప్రపంచంలోని అన్ని దేశాలు మహిళలకు పెద్దపీట వేయాలి. ఇక మన విషయానికి వస్తే.. స్థానిక సంస్థలు, చట్టసభలు, విధానపరమైన నిర్ణయాల్లో మహిళలు భాగస్వాములయ్యే దాకా మహిళా సాధికారిత సంపూర్ణం కాదనే విషయాన్ని మహిళలు గుర్తుంచుకోవాలి. మాట్లాడితే చాలు మహిళల కోసం ఇది చేశాం, అది చేశాం అని గొప్పలకు పోయే ప్రభుత్వాలు ఇకనైనా ఆ దిశగా చర్యలు తీసుకుంటాయని ఆశిద్దాం.

# శీతాకాలం ఉత్సాహంగా తిందాం!



నిరుత్సాహపరిచే శీతగాలుల్లో ఉత్సాహంగా ఉండేందుకు కొన్ని ఎంపిక చేసిన ఆహారాలను తప్పక తీసుకోవాలి. చలికాలంలో ఉండే బద్ధకాన్ని వదిలించుకునేందుకు, చల్లటి వాతావరణంలో కలిగే జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉండేందుకు మీ డైట్‌లో ఈ మెనూ ఉండేలా చూసుకోండి.

**చేప కొవ్వు**

కొవ్వు అధికంగా ఉండే చేపలను వారానికి ఒకసారి తప్పకుండా తినండి. వీటిలో ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఒత్తిడి, ఆందోళన వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు మెదడు చురుకుదనాన్ని ప్రభావితం చేసే న్యూరోట్రాన్స్‌మీటర్స్ పనితీరుని మెరుగుపరుస్తాయి. కాబట్టి బద్ధకంగా, నిరుత్సాహంగా ఉండేవాళ్లు కనీసం వారానికి మూడు సార్లు చేపల కూర తింటే మంచిది.

**ఆకు కూరలు**

ఆకుకూరల్లో ఉండే విటమిన్ బీ-9 (ఫోలేట్) మెదడులో సంతోషాన్ని కలిగించే సెరటోనిన్‌ని ప్రభావితం చేస్తుంది. పాలకూర, కాలే (లీఫ్ క్యాబేజ్)లతోపాటు మిగతా ఆకుకూరలు కూడా తినొచ్చు. ఆకుకూరల్లో యాంటి ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. కాబట్టి అన్ని రకాల ఆకు కూరలూ తీసుకునే ప్రయత్నం చేయాలి. అస్తమా, జలుబు, దగ్గు, గొంతునొప్పి తరచుగా బాధిస్తుంటే ప్రతి రోజూ ఏదో ఒక పూట ఆకుకూర ఉండేలా చూసుకోవాలి.

**మేలుచేసే బ్యాక్టీరియా**

జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పని చేయడం వల్ల సాధారణ అలర్జీలు దరిచేరవు. అంతేకాదు శీతాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు వ్యాధినిరోధ శక్తిని పెంపొందించుకోవాలి. ఇందుకోసం జీర్ణవ్యవస్థలో మేలుచేసే బ్యాక్టీరియా ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. మజ్జిగ, పెరుగు, యోగర్ట్ తీసుకుంటే మంచిది.

**పుల్లని పండ్లే మేలు**

పండ్లు తింటే ఆరోగ్య మెరుగవుతుందనే అవగాహన అందరికీ ఉంది. అలాగే శీతాకాలంలో పుల్లని పండ్లు తింటే అలర్జీ (జలుబు, తుమ్ములు) వస్తుందనే అపోహ కూడా ఉంది. ఆ అలర్జీలను తగ్గించే, వ్యాధినిరోధకతను పెంచడంలో పుల్లని పండ్లకు మరేవీ సాటిరావు. పుల్లని ఫలరసాల్లో విటమిన్-సి అధికంగా ఉంటుంది. బత్తాయి, నారింజ ఫల రసాలను తరచుగా తాగుతూ ఉంటే శీతాకాలంలో బలుబు సమస్య రాదు.

**దుంపలు మరువొద్దు**

ఎక్కడికి పోయినా మన మూలాలు మరచిపోవద్దని చెబుతారు. ఆరోగ్య విషయంలోనూ అంతే. దుంప(వేర్లు)ల్లో కార్బోహైడ్రేట్‌లు పుష్కలంగా ఉంటాయి. పిండి పదార్థాలతోపాటు ఫైబర్ కూడా వీటిలో ఉంటుంది. క్యారెట్, బీట్‌రూట్, ఆలుగడ్డలు, చామగడ్డలు వంటి దుంపకూరల్ని తప్పక తినాలి.

**హెర్బల్ టీ**

శీతాకాలంలో వేడివేడి టీలు ఎక్కువగా తాగుతారు. పాలతో చేసిన టీ, కాఫీల కంటే హెర్బల్ టీలు తాగితే ఎక్కువ మేలు జరుగుతుంది. లెమన్ టీ, చామంతితో చేసిన టీ తాగితే ఆందోళన వల్ల కలిగే దుష్ప్రభావాలు తగ్గుతాయి. హెర్బల్ టీ తాగితే నాడీ వ్యవస్థ మెరుగవుతుంది. గురక సమస్య కూడా తగ్గుతుంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 25 - 03 - 2025

## పరమ శివుడు.. పంచముఖుడు

ఇన్ఫోగ్రాఫిక్



శివుడి రూపాల్లో పంచముఖ స్వరూపం ఒకటి. మామూలుకు భిన్నంగా ఉండే ఈ ఐదు ముఖాల శివుడి రూపం పంచభూతాలకు ప్రతీక. ఇవి శివుడి పంచకృత్యాలైన.. సృష్టి, స్థితి, లయ, తిరోధాన, అనుగ్రహాలను సూచిస్తాయి. అందుకే శివుణ్ని పంచముఖుడు, పంచవక్త్రుడు అని పిలుస్తారు. ఆదిదేవుడి ఐదు ముఖాల విశేషాలను తెలుసుకుందాం.

### సద్యో జాత

అప్పుడే పుట్టిన అని ఈ పదానికి అర్థం. ఇది పశ్చిమ దిశను చూస్తున్నట్టుగా ఉంటుంది. భూ (పృథ్వీ) తత్వానికి సంకేతం. మనిషి సహా మన చుట్టూ ఉన్న కదిలేది, కదలనిదీ అయిన సర్వ సృష్టికీ శివుడే మూలం. ప్రకృతిలోనూ, ప్రాణుల్లోనూ ఉన్నది ఈశ్వరుడే. ఈ సృష్టినీ, అందులోని జీవాన్నీ సమతూకంలో ఉంచేదీ మహేశ్వరుడే.

### వామదేవజి

వామ అంటే ఉత్తర, అందమైన అని అర్థాలు. అలా ఉత్తర దిశగా చూసే ముఖం వామదేవ. ఈ రూపంలో శివుడు సృష్టిని రక్షిస్తాడు. ఇది నీటికి సంకేతం. మన శ్వాసక్రియ, జీర్ణక్రియకు శక్తిని అందించేదీ ఆయనే. జీవులన్నిటికీ ప్రాణావసరమైన గాలి, నీరు, ఆహారం అందించి బతుకును సుసాధ్యం చేసేది కూడా పరమశివుడే.

### అఘోర

ఇది దక్షిణ దిక్కుకేసి చూస్తూ ఉంటుంది. అగ్నికి గుర్తు. విశ్వాన్ని సృష్టించిన విశ్వనాథుడే సర్వాన్నీ నాశనం చేస్తాడు. తనలో కలిపేసుకుంటాడు. అలా సృష్టి చక్రాన్ని తన నియంత్రణలో ఉంచుకుంటాడు. అంటే సృష్టించేదీ, రక్షించేదీ తానే%ౌ% ముగించేదీ తానే. అఘోర రూపం శివుణ్ని లయకారుడిగా చూపుతుంది. జీవితంలో మార్పు తప్పదని సూచిస్తుంది.


### తత్పురుషజి

ఈ ముఖం తూర్పు దిశగా మళ్లి ఉంటుంది. ఇది తిరోధాన కృత్యానికి సంకేతం. అంటే శివుడే శాశ్వతుడు మనం అనిత్యులం అని తెలుసుకోకుండా మాయలో పడేసేదీ ఆయనే అని తిరోధాన పదానికి అర్థం. ఈ రూపం వాయు తత్వానికి సూచిక. సృష్టికర్త అయిన శివుడే సృష్టిని తన మాయలో మునిగేలా చేసి, జీవులు తమ నిజ స్వరూపం గానీ, పరమశివుడి ఉనికిని గానీ తెలుసుకోకుండా చేస్తున్నాడు. అది తెలుసుకున్న నాడు మోక్షం సిద్ధిస్తుంది.

### ఈశాన

సృష్టి మొత్తానికీ అధిపతి ఈశ్వరుడే అని దీని అర్థం. పైకి చూస్తున్నట్టు ఉండే ముఖం ఈశాన స్వరూపం. ఆకాశ తత్వానికి ప్రతీక అయిన ఈ రూపం శివుడి అనుగ్రహ కృత్యాన్ని సూచిస్తుంది. సృష్టిలో సత్యం, అత్యున్నత జ్ఞానానికి నిలయం తానే అని శివుడు ఈ రూపం ద్వారా తెలియజేస్తాడు. అలా మనల్ని అనుగ్రహిస్తాడు. ఆయన అనుగ్రహం లేకుంటే మనకు ప్రశాంతత, జనన మరణ చక్రం నుంచి విముక్తి లభించవు.

## పొగ తాగడం మానేసిన నెల రోజుల్లోగా శరీరంలో సంభవించే అద్భుతమైన మార్పులు ఇవే..!



పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం అన్న సంగతి అందరికీ తెలిసిందే. పొగ తాగడం వల్ల అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయి. శరీరంపై తీవ్రమైన నెగెటివ్ ప్రభావం పడుతుంది. అనేక వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా గుండె జబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. పొగ తాగడం వల్ల చాలా మంది గుండె పోటు, క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. ఏటా వీరి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే పొగ తాగడం వల్ల తాగేవారికే కాకుండా వారి పక్కన ఉన్న వారికి కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. ఊపిరితిత్తుల్లో వ్యర్థాలు చేరి క్యాన్సర్ కు కారణం అవుతాయి. కనుక పొగ తాగడం అన్న అలవాటును మానుకోవాల్సి ఉంటుంది. అయితే పొగ తాగడాన్ని మానుకుంటే నెల రోజుల్లోనే శరీరంలో అద్భుతమైన మార్పులు వస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

### గుండె పోటు రాదు..

పొగ తాగడం మానేసిన వారిలో బీపీ గణనీయంగా తగ్గుతుంది. గుండె కొట్టుకునే వేగం కూడా తగ్గుతుంది. పొగ తాగడం మానేసిన ఏడాదిలోగా గుండె పోటు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పొగ తాగడం మానేసిన కొన్ని వారాల్లోగా ఊపిరితిత్తులు పూర్తిగా రికవర్ అయ్యే చాన్సులు ఉంటాయి. ఊపిరితిత్తుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దగ్గు, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. పొగ తాగే వారిలో చాలా మందికి వాసన, రుచి సరిగ్గా తెలియవు. నాసికా రంధ్రాలు, రుచి కళికలు సరిగ్గా పనిచేయవు. కానీ పొగ తాగడం మానేసిన కొద్ది రోజులకు మళ్లీ ఎప్పటిలా అవి పని చేస్తాయి. దీంతో ఆహారం మీద దృష్టి పెడతారు. అలాగే వాసనలకు ప్రభావితం అవుతారు.

### క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది..

పొగ తాగడం వల్ల నోరు, ఆహార నాళం, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. కానీ పొగ తాగడం మానేస్తే క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. శరీరంలో ఏవైనా చిన్నపాటి క్యాన్సర్ కణాలు ఉన్నా కూడా తొలగిపోతాయి. మంచి బలవర్ధకమైన ఆహారం తింటే క్యాన్సర్ కణాలను శరీరం నాశనం చేస్తుంది. దీంతో క్యాన్సర్ బారి నుంచి తప్పించుకోవచ్చు. పొగ తాగడం వల్ల దంతాలు, చిగుళ్లు తమ సహజసిద్ధమైన రంగును కోల్పోయి నల్లగా మారుతాయి. అలాగే నోట్లో బ్యాక్టీరియా చేరి నోటి దుర్వాసన వస్తుంది. నోటి క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి. కానీ పొగ తాగడం మానేస్తే ఈ సమస్యలన్నింటి నుంచి తప్పించుకోవచ్చు. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసనకు అడ్డుకట్ట వేయవచ్చు.

### రోగ నిరోధక వ్యవస్థకు..

పొగ తాగడం వల్ల వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయి. దీంతో చిన్న వయస్సులోనే వృద్ధుల్లా కనిపిస్తారు. అదే పొగ తాగడం మానేస్తే చర్మం లోపల ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో చర్మం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. తిరిగి యవ్వనంగా మారుతారు. పొగ తాగడం వల్ల రోగ నిరోధక వ్యవస్థపై కూడా ప్రభావం పడుతుంది. దీంతో ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఫలితంగా దగ్గు, జలుబు తరచూ వస్తుంటాయి. అయితే పొగ తాగడం మానేస్తే రోగ నిరోధక వ్యవస్థ కూడా మెరుగ్గా పనిచేస్తుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా పొగ తాగడం మానేసిన నెల రోజుల్లోగా మీరు అద్భుతమైన మార్పులను మీ శరీరంలో గమనించవచ్చు.

## వాస్తు వల్ల కలిసి వస్తుంది అంటారు.. ఎలా వస్తుంది?



వాస్తు వల్ల 'కలిసి వస్తుంది' అంటారు. ఏది కలిసి వచ్చేది? ఎలా వస్తుంది? అది అబద్ధం కాదా? బి. దాశరథి, చెర్లపల్లి. మీరు దేనిని కలిసిరావాలని అనుకుంటున్నారు? డబ్బునా? పదవినా? హోదానా? మీరు చేసే వ్యాపారాన్నా?.. ఇవి ఏవీ శాస్త్రానికి సంబంధించినవి కావు. శాస్త్రం ఉద్దేశం వేరు. మీ కోరికల లిస్టు వేరు. ఎందుకంటే.. మీకుండే కోరిక మరొకరికి ఉండకపోవచ్చు. మీకు ఇష్టమైనది ఇంకొకరికి ఇష్టం కాకపోవచ్చు. ఎందరు వ్యక్తులు.. ఎన్ని ఆలోచనలు. ఒక్కరికోసం, ఒక్కరి మనుగడ కోసం.. ఒక్క డబ్బుకోసం అంటూ ఒకచోట ఆగిపోయే దానిని శాస్త్రం అనడం చాలాతప్పు. వ్యక్తి ముందుగా వికాసం చెందాలి. అతను.. అతనికి అర్థం కావాలి. పని %-% పక్కనే ఫలితం ఉంటుంది. ఏ పనిని బట్టి ఆ ఫలితం తప్పక వస్తుంది. కలిసి రావడం అంటే.. మన అర్హత, మన నిజాయతీ, మన శ్రమ, మన జ్ఞానం (బుద్ధి), మన ప్రయత్నం.. ఇవి ముందు ఉండాలి. ఆ తరువాత ప్రకృతి సహకారం అనే శాస్త్ర అంతరంగం మనకు వేయివిధాలుగా తోడ్పడుతుంది. వంట చేయడానికి మంట ఉండాలి. ఆ మంటకు దైవకృప.. అంటే, నేచర్ సపోర్ట్ చాలా అవసరం. అద్భుతమైన కారు ఉంది. గొప్ప హైవే ఉంది. చక్కని డ్రైవింగ్ స్కిల్స్ ఉన్నాయి. దారిలో వెళ్తుంటే ఒక్కసారిగా తుఫాను %-% భారీ వర్షం %-% పిడుగులు %-% బీభత్సం ఉంటే.. ఏంటి పరిస్థితి? అప్పుడు నడక సాగుతుందా? ఇక్కడ వ్యక్తి ఉన్నాడా? మన మేధాశక్తికి కాలం అనుకూలం కావాలి. ఇది ప్రకృతి చట్టానికి పరిమితం. ఒక నియమం సృష్టిలో ఉంది. అంటే.. ఒక నియంత (రాజకీయపరమైన భావన కాదు) ఉన్నాడు విశ్వానికి. ఆయన చట్టపరిధిలో మన వ్యక్తిత్వం, మన గృహం ఉన్నప్పుడే విజయం! పట్టాలు తప్పనంత వరకే రైలు పరుగు. వ్యక్తిగత ధర్మం %-% కృషి ఉన్నంత వరకే కలిసి రావడం. మా ఇంటికి తూర్పులో ఇతరుల ఇల్లు ఉంది. మేము కాంపౌండు కట్టాలా? వాళ్లకు కాంపౌండు లేదు. ఎదుటివారి ఇంటిని మన హద్దుగా భావించకూడదు. అది వారి సొంతం. ఒక్కోసారి వాళ్ల ఇంటికి మన తూర్పు.. పడమర అవుతుంది. కాబట్టి, వాళ్లు కాంపౌండు కూడా కట్టకపోవచ్చు. అలాంటప్పుడు వారి ఇంటినుంచి వచ్చేవన్నీ మన ఇంటికే చెందుతాయి. ఒక ఇల్లు తన నిత్యవాడకంతో ఎంతో కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తుంది. పోతే.. వాళ్లవాళ్ల ఆహారపు అలవాట్లు ఎలా ఉంటాయో తెలియదు. అలా ఒక ఇంటి విధానం మన తూర్పును కలుషితం చేస్తుంది. తద్వారా మన ఇంటి వాతావరణం అనారోగ్యంగా మారుతుంది. కాబట్టి, ఎవరి హద్దులు వాళ్లు నిర్మించుకోవాలి. మీరు మీ ఇంటి హద్దును బట్టి కనీసం ఆరు అడుగులు ఎత్తు ఉండేలా కాంపౌండును కట్టండి. రెండు ఇండ్ల ప్రహరీల మధ్య స్థలం వదలాలి. అదికూడా మూడు అడుగులు. అయితే, వాళ్ల ఇల్లే వాళ్ల హద్దుమీద కట్టి ఉంటే.. మీరు కూడా మీ హద్దుమీదే కట్టండి. దానివల్ల మన హద్దులతో మన గృహం.. మన వాతావరణంలో ఉంటుంది. మా స్థలానికి ఉత్తరం రోడ్డు, తూర్పు రోడ్డు ఉంది. కానీ, చూసినవాళ్లంతా దిశలేని స్థలం అంటున్నారు. దానిని ఏం చేయాలి? అందులో ఇల్లు కట్టొచ్చా? బి. రవి, తేరాల. అది చక్కని వ్యాపార స్థలం. దిశలు లేని స్థలానికి భూమి బలం యాభై శాతమే ఉంటుంది. మీరు ఉత్తరం ముఖంగా అనుకునే ఆ దిశ.. మీకు ఈశాన్యం అవుతుంది. ఇలాంటి విదిక్కులు వచ్చినప్పుడు మీరు అనుకునే ఉత్తరం (ఈశాన్యం)లో రోడ్డు ఉంటే.. చాలా మంచిది. అలాగని గృహానికి అనుకూలం కాదు. ఏదైనా ఆఫీస్‌కు కానీ, వ్యాపార స్థలంగా కానీ చక్కగా వాడుకోవచ్చు. చాలా ప్రయోజనకర ఫలితాలు ఇస్తుంది. అలాంటివి ఎన్నోచోట్ల యోగిస్తున్నాయి. విదిక్కుల స్థలాల్లో నిర్మాణం చేసినప్పుడు దానికి విధివిధానాలు వేరుగా ఉంటాయి. సంపులు, బోర్లు, సెప్టిక్ ట్యాంక్, ఖాళీ స్థలం వదిలే విధానం, ఆఫీస్ అయితే కూర్చునే పద్ధతి.. అవన్నీ తెలుసుకొని నిర్మాణం చేపట్టండి. మీ ఇష్టం వచ్చినట్టు.. కాని దిశను తూర్పు అని, ఉత్తరం అని నిర్మాణం చేయకండి. దేనిని ఎలా కడితే బాగుంటుందో అలాగే కట్టాలి. ఇంటిలో ఈశాన్యంలో బరువు ఎందుకు వేయకూడదు? ఎక్కడ బరువు పెట్టాలి? మాది వ్యాపారం. స్థలం వాడకం ఎక్కువ. కె. చంద్రయ్య, ఆలేరు. ఎంత వ్యాపారమైనా దేని ప్రాముఖ్యం దానిదే కదా! ఇల్లు ఈశాన్యంలో బరువు వేయకూడదు అంటే.. ఆ దిశను మూయకూడదు అని అర్థం. ఇంటిలో ఎన్నో అవసరాలు ఉండొచ్చు. కొందరు అనేక వస్తువులు పెడతారు. తద్వారా అవి ఆ స్థానాన్ని కప్పేస్తాయి. అయితే, ఈశాన్యం వెలుగుతో ఉండాలి. తూర్పు %-% ఉత్తరాలకు ద్వారాలు, కిటికీలు పెద్దగా పెట్టడంలో ఉద్దేశం కూడా అదే! అది ఎక్కువ ఉదయపు కాంతి వచ్చేందుకు అనుకూలం. దానిని ఏవో బస్తాలు, డబ్బాలు పెట్టి కప్పకూడదు. అసలు మీ ఇల్లు పడమర వీధి ఇల్లా? తూర్పు వీధి ఇల్లా? అనేది తెలపలేదు. తూర్పు వ్యాపార గృహం అయితే.. ఈశాన్యంలోనే షట్టర్లు, ద్వారాలు ఉంటాయి. అప్పుడు మూసే అవకాశమే రాదు. ఇంట్లో కానీ, షాపులో కానీ నైరుతి %-% ఆగ్నేయం %-% వాయవ్యం %-% దక్షిణ %-% పడమర దిశలు వస్తుసామగ్రితో నింపుకోండి. తూర్పు %-% ఉత్తర %-%

## శోక రాణులు 2



రమాయణం

నానమ్మ అంత్యక్రియలు మా ఊళ్లోనే చేశారు. చిన్నాన్న ఇల్లు దాటి వెళ్లొద్దు కనుక.. ఏవైనా పనులుంటే వాళ్ల కూతురు, మా కజిన్ సరస్వతక్కకి చెప్పేవాళ్లు. అలా.. ఒకరోజు కూనూరుకు వెళ్లి ఏవో వస్తువులు తెమ్మని పంపించారు. మమ్మల్ని రమ్మని పిలిస్తే మేమూ వెంట వెళ్లాం. మా సరస్వతక్క ఆరిందలా ఉండేది. తను అక్క కంటే రెండేళ్లు పెద్దది. అప్పటికి పదహారు %-% పదిహేడు ఏళ్లు ఉంటాయేమో.. అంతే! సినిమాల్లో సావిత్రిలా కళ్లు తిప్పుతూ, అప్పుడప్పుడూ కళ్లు వాల్చి మాట్లాడుతుండేది. కూనూరు వెళ్లి బండి దిగగానే ఇంటి ముందర బంకుల్లోనే (వరండాను బంకులు అనేవారు) కింద కూలబడి పెద్దగా ఏడవడం మొదలుపెట్టింది సరస్వతక్క. "ఓ ఉంకోమ్మా! మా ఉంకోమ్మా! నువ్వు ఎక్కడికి పోయినవు ఉంకోమ్మా! నువ్వులేని ఇంటికి ఒచ్చినము ఉంకోమ్మా! నీ ఇంటికి ఒచ్చినము ఉంకోమ్మా! నువ్వు అడివిల ఇల్లు కట్టుకోవటానికి పోయినవా ఉంకోమ్మా!.." ఇలా ఓ అయిదు నిమిషాలు రకరకాలుగా వర్ణిస్తూ ఏడ్చింది. అంతేకాదు, మమ్మల్ని కూడా ఏడవమని సైగ చేసింది. మాకేమో ఆ రంగంలో అంతగా నైపుణ్యం లేదు. అసలు ఆ రకంగా ఏడవాలని కూడా తెలియదు. పైగా తను ఇప్పటిదాకా నవ్వుతూ ఉండి.. ఒక్కసారిగా అలా ఏడుస్తుంటే నాకు ఆపుకోలేనంత నవ్వు వచ్చింది. ఈలోగా ఇంటిముందు చాలామంది గుమిగూడారు. అందులో ఒకాయన.. "ఏడ్వకమ్మాయి ఏడ్వకు! పాపం! ఏమయింది? ఎట్ల పోయింది దొర్సాని?! వారం కింద బాగుండె గద!" అని పరామర్శించాడు. ఇంకొకాయన.. అందర్నీ తోసుకుంటూ వచ్చి.. "పెద్దమ్మగారు మన మధ్య ఉండీఉండీ ఒక్కసారే దుబుక్కుమన్నరు" అన్నాడు. అతడు అన్న విధానానికి నేను ముఖం పక్కకు పెట్టి నవ్వకుండా ఉండలేకపోయాను. ఆ పక్కనే ఉన్న ఇంకొకామె.. "ఎట్ల అయితె గట్నే ఆయె గని, నువ్వుసుత పెద్దోండ్ల లెక్క శోకం బెట్టి మంచిగ ఏడుస్తానవ్! మీ నాయనమ్మ ఆత్మకు తుర్తి అయితది తియ్యి!" అంటూ.. "గీ వీళ్లెవలు?!" అనడిగింది. "మా పెదనాయన బిడ్డలు, మా చెల్లెండ్లు!" అన్నది సరస్వతక్క ముక్కు చీదుకుంటూ. "గీడ ఎప్పుడు కనబడ్లే !" అన్నదామె. "అవును! ఇక్కడ ఉండరు. ఘన్‌పూర్‌లో ఉంటరు" అన్నది సరస్వతక్క. ఆమె మమ్మల్ని కిందా మీదా చూసింది. మా నానమ్మ ఆత్మకు శాంతి లభించేలా బాగా శోకంపెట్టి ఏడ్చి ఆ వచ్చినామెకు విశ్వాసం కలిగించలేక పోయినందుకు నేను బాగా చింతించాను. మొత్తానికి మరి కొంతమంది వచ్చి పరామర్శించి, వాళ్లకోసం కూడా ఏడ్చేదాకా మా సరస్వతక్క ఇంట్లోకి రాలేదు. ఆ తర్వాతనే తీసుకెళ్లడానికి ఏవో సామాన్లు సర్దింది. "ఏడ్వకుంటే వీళ్లకు దుఃఖం లేదనుకుంటరు. మీకు ఎంత సైగజేసినా ఏడ్వరేందే?!" అని కొంచెం కినుకగా మమ్మల్ని అడిగింది. "మాకు నీ తీరుగ ఏడవరాదక్కా! అసలు ఏడ్పుడే ఒస్తలేదు" అన్నాం మేం. మా జవాబు తనకు సంతృప్తిని ఇచ్చిందో లేదో కానీ, సరస్వతక్క ఏమీ అనలేదు. మళ్లీ మా ఇంటికి వచ్చాక మాత్రం తన రేంజ్ పెరిగిపోయింది. బోలెడు ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. "అక్కడ అందరు ఒచ్చినారే?! మందలిచ్చిన్రా?!" అని చిన్నమ్మలూ, అత్తలూ అడిగినప్పుడు ఎవరెవరు ఏమన్నారో పూసగుచ్చినట్టు చెప్పింది సరస్వతక్క. తనెలా ఏడ్చిందీ, ఏమేం గుర్తు చేసుకున్నదీ వివరంగా చెబుతుంటే.. "ఎంతైనా ఆడిపిల్లల ప్రేమలే వేరు! అయినా ఇది బాగ వివరం గల పిల్ల" అని వాళ్లు మెచ్చుకుంటుంటే.. తన శ్రమకు తగిన ఫలితం దక్కిందని సరస్వతక్క సంతోషించింది. మేమూ ఆనందించాం.. మనకెటూ ఏడ్వడం రాదు కదా ! ఆ పన్నెండు రోజులూ మా అమ్మ పనితోనూ, వచ్చి పోయేవాళ్లను చూసుకోవడంలోనూ సతమతమై పోయింది. ఎప్పుడో ఓ పది నిమిషాలు తప్ప కనిపించేదే కాదు. ఇక నాన్న సామాన్లు తెప్పించడం, వంటవాళ్లను, అయ్యగార్లను మాట్లాడటం, రోజొక వీధి భాగోతమో, బుర్రకథో, హరికథో పెట్టించడం, వచ్చినవాళ్లకు అతిథి మర్యాదలు చేయడంలో మునిగిపోయి ఉండేవాడు. ఆ రోజుల్లో ఎన్నోరకాల మనుషులనూ, వాళ్ల ఏడుపులనూ, పిచ్చి ప్రశ్నలనూ, పరామర్శలనూ చూశాను నేను. ఎవర్ని ప్రశ్నలు అడుగుదామన్నా కుదిరేది కాదు. లచ్చక్క భర్త సత్యనారాయణ రావు బావ మాత్రం సరస్వతక్కను ఆటపట్టిస్తూ మమ్మల్ని నవ్విస్తూ ఉండేవాడు. "మీరిద్దరు అక్కాచెల్లెళ్లు, వీళ్లిద్దరు అక్కాచెల్లెళ్లు చెవులకు ఒకేరకం గున్నాలో, జూకాలో పెట్టుకుని మరీ ఏడవండి. ఒకే తీరువి లేకపోతే చెరో చెవికి పెట్టుకుని.. ఇంకో చెవి చేత్తో మూసుకుని ఏడవడం ప్రాక్టీస్ చేయండి. అప్పుడిక ఒచ్చినోళ్లకు మీరు చెప్పనవసరం లేకుండా ఒకే తీరు గున్నాలున్నయి గనుక అక్క చెల్లెళ్లని తెలిసిపోతది. కొన్ని ప్రశ్నలన్న తప్పిచ్చుకోవచ్చు. అట్లనే ఒక్కతీరు లంగా జాకెట్లు ఉన్నవాళ్లు అట్లనే ఏసుకోండి. దానివల్ల కూడా అక్క చెల్లెళ్లని తెలుస్తది" అనేవాడు. అంతే కాదు, మా శరత్ అన్న, జగన్ అన్న, బావలు కలిసి.. ఈ పన్నెండు రోజుల్లో ఎవరు బాగా ఏడ్చారు, ఎవరు సహజంగా ఏడ్చారు, ఎవరు ఎక్కువసార్లు ఏడ్చారు.. అని పరిశీలించి దుఃఖ ప్రవీణ, ఏడుపు రాణి, శోక వీణ.. ఇలా బిరుదులు ఖరారు చేశారు. ఉంకోమ్మ దినవారాలు అయిపోయాక తీరిగ్గా బడికి వెళ్లిన నన్ను చూసి మా వరదా రెడ్డి సారు.. "రమా! నీ పేరు తీసేసినం. ఇంక బడికి రానవసరం లేదు" అనీ.. "ఏమైంది?! చదువు అడుక్కు అయింది. గారెలు, బూరెలు పైకి అయినయి" అనీ ఓ వారం రోజులు సతాయించాడు. నా మీద అభిమానంతోనే సుమా! మరో వారంలోగానే నేను మిస్సయిన నోట్స్ అన్నీ రాసుకుని, పాఠాలు నేర్చుకుని మళ్లీ ఫామ్‌లోకి వచ్చానన్నది వేరే సంగతి.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం..

## 2వేల మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు




'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ' ద్వారా ప్రపంచ దేశాలకు అందుతున్న సాయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే నిలిపివేసిన విషయం తెలిసిందే. మన దేశంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఈ సంస్థ ద్వారా భారత్‌కు అందుతున్న రూ.182 కోట్ల (21 మిలియన్ డాలర్లు) సాయాన్ని కూడా నిలిపివేశారు. ఈ క్రమంలో ట్రంప్ తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2 వేల మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేశారు. ప్రపంచవ్యాప్తంగా కేవలం కొంతమందిని మినహాయించి మిగిలినవారికి బలవంతపు సెలవులు ప్రకటించారు. ఈ విషయం యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ వెబ్‌సైట్‌లోని నోటీసు ద్వారా తెలిసింది. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపునకు ఫెడరల్ జడ్జి అనుమతించిన తర్వాత యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు విషయంలో ట్రంప్ యంత్రాంగం ముందుకెళ్లినట్లు తెలిసింది. తమ తొలగింపు నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరిన ఉద్యోగుల విజ్ఞప్తిని యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి కార్ల్ నికోలస్ తిరస్కరించారు. కాగా, రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప.. ప్రభుత్వం చేసే అనవసరపు ఖర్చులను తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ శాఖను ఏర్పాటు చేశారు. దీని బాధ్యతలను టెస్లా బాస్ ఎలాన్ మస్క్‌కు అప్పగించారు. డోజ్ బాధ్యతలు చేపట్టిన మస్క్.. ఖర్చు తగ్గింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అనేకమంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేసిన విషయం తెలిసిందే. కాగా, లో ప్రస్తుతం 10వేల మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తున్నట్లు యూఎస్ మీడియా తెలిపింది. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నారు. ఈ క్రమంలో 9,700 మందికిపైగా ఉద్యోగులను తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్లాన్ చేస్తోంది. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండేలా సవరణలు కూడా చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

# జాయ సేనాపతి.. చారిత్రక కాల్పనిక నవల

జరిగిన కథ : మఠియవాడలో మురారి దేవుడు, అతని మిత్రులు చేసిన గొడవ గురించి జాయ సేనానితో చెబుతున్నాడు శుక్ర. మిత్రులను, కొందరు సైనికులు, గూఢచారులను కూడగట్టి ఆ మఠియదారుడి కుటుంబం కోసం వెదికిస్తున్నాడు మురారి. అనుమకొండ మొత్తం జల్లెడపట్టి వెతికినా.. వాళ్ల ఆచూకీ లభించలేదు. ఇలా ఉండగా.. ఓ రోజు ఉదయం మురారి బృందంలోని ఓ మిత్రుడు పరుగున వచ్చి మురారి ముందు సాగిలబడ్డాడు. రాత్రి తమ ఇంటికి ఆ మఠియ మహిళ ఓ బృందంతో వచ్చిందనీ, వాళ్లపై దాడి చేసినందుకు తన కాలో చెయ్యో.. తీసేస్తామని బెదిరించినట్లు చెప్పాడు. 'నువ్వే రక్షించాలి మురారిదేవా..' అంటూ బావురుమన్నాడు.

"ఆలోచనలో పడ్డాడు మురారిదేవుడు. ఇళ్లకు వెళ్లి బెదిరించడమే కాదు.. 'పోయి మురారికి చెప్పుకోండి!'

అనడమేంటి..? ఆ మఠియదారు యుద్ధవీరుడు, అతని భార్యకూడా అలాంటిదే. బాగా ధైర్యస్తురాలుగా కనిపించింది. కానీ, వీళ్లు కనిపించకుండా దాక్కోవడం.. తన మిత్రుల ఇళ్లకు వెళ్లి కాలో చెయ్యో తీసేస్తామని హెచ్చరించడం.. ఆమె ఒక్కరివల్ల కాదు. ఎవరో మంచి యుద్ధ తంత్రజ్ఞులే వాళ్లకు సహాయంగా నిలబడ్డారు.

అక్క! రుద్రమదేవి!!

మురారి ఆలోచనలన్నీ రుద్రమదేవి చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి. అంతఃపురంలో ఆమెను వదలకుండా తిరిగాడు. ఆమె ఎప్పటిలాగే తమ్ముడితో తను చదువుకున్న గోళకీమఠ మిత్రురాళ్ల ముచ్చట్లు చెబుతోంది. పగలు %-% రాత్రి ఇల్లువిడిచి వెళ్లలేదు. నిద్ర మానుకుని మరీ కాపలా కాశాడు. మురారి ఎంత ప్రయత్నించినా రుద్రమ వాళ్లను రక్షిస్తోంది అనడానికి లేశమైనా సాక్ష్యం దొరకబుచ్చుకోలేక పోయాడు. కానీ జాయా.. మరో వారం రోజుల్లో అతని మిత్రులందరికీ ఆమె కాలో, చెయ్యో తీయించి వేసింది. ఆ రోజున ఆ మఠియ కుటుంబంపై దాడి చేసిన మురారి మిత్రులకు ఇప్పుడు ఒక్కొక్కరికీ కాలో, చెయ్యో ఒకటి లేదు! ఇది వాస్తవం!" చెబుతూ ఆగాడు శుక్ర. దిగ్గున లేచాడు జాయచోడుడు.

ఏమనాలో తెలియక కూర్చుండిపోయాడు. మళ్లా లేచాడు. అటూఇటూ తిరిగాడు. అప్పుడు మళ్లీ చెప్పాడు శుక్ర.. మంద్రస్వరంతో.

"ఇదొక దురదృష్టకర సంఘటన జాయా. ఇది.."

గబుక్కున అడిగాడు జాయచోడుడు.

"ఇది.. ఇది బావగారికి తెలిసే ఉంటుందా..??"

శుక్ర చెప్పేలోగా మళ్లీ ఆయనే అన్నాడు..

"తెలిసే ఉంటుంది. తెలియకుండా ఎలా ఉంటుంది? వేగులు అనుమకొండలో ఆకు కదిలినా ఆయన చెవిన వేస్తారు. కాబట్టి తెలిసే ఉంటుంది.. తెలిసే ఉంటుంది.."


తనలో తాను అనుకుంటున్నట్లు బాహాటంగా అనేశాడు. గణపతిదేవుని స్పందన ఏమిటోనని జాయచోడుని ఆందోళన.

జీవితంలో ఎన్నో మిట్టపల్లాలు చూశాడు జాయపుడు. ఎన్నో దెబ్బలు.. సుడిగుండాలు.. వడిసెల రాళ్లు.. కానీకానీ.. అవన్నీ తన జీవితాన్ని ప్రభావితం చేశాయి. ఇది దేవుడైన బావగారిని, కల్లాకపటం తెలియని అక్కను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అంతేకాదు.. ఈ ధోరణి కాకతీయ సామ్రాజ్యానికి వేరుపురుగు. సందేహం లేదు. ఇది పెరిగిపెరిగి.. చ చ్ఛ.. పెరగదు. పెరగకూడదు. లేచి నిలబడ్డాడు. ఓ ఆలోచన అతణ్ని ఆహ్లాదపరిచింది. శుక్రతో అన్నాడు.

"ఏది ఏమైనా.. రుద్రమదేవికి పెళ్లి చేసి పంపిస్తే గొడవలు ఉండవు. ఉండవు కదూ శుక్రా! ఏమంటావ్??"

శుక్ర అవునని చెప్పాలని జాయచోడుని ఆరాటం. కానీ, శుక్ర అలా చెప్పలేదు.

"కానీ కానీ ప్రజల్లో ఓ వర్గం.. ముఖ్యంగా మఠియవాడ నివాసులు.. వణిజులు.. ముందు మగపిల్లవాడిగా ప్రకటించినట్లు రుద్రమదేవుడుగా ఆమె.. అయితేనే రాజ్యం బాగుంటుంది అని.." మళ్లీ కూలబడ్డాడు జాయచోడుడు.



"మీరు ఆందోళన చెందవద్దు జాయా! భావి వారసుని గురించి తగిన ఆలోచన చేస్తారని మీకు విన్నవిద్దామని వచ్చాను.."

జాయచోడుడు నిశ్శబ్దంగా శూన్యంలోకి చూస్తున్నాడు. అప్పటికే రాత్రి రెండవజాము దాటుతోంది. రాత్రి మగతగా చీకటి దుప్పటిని మీదికి లాక్కుంటోంది. పహరా సైనికులు లయబద్ధంగా హెచ్చరికగా అరుస్తున్నారు. ఘటికలో గంటల శబ్దాలు వినవస్తున్నాయి. జాయచోడునికి నమస్కరించి వెనుదిరిగాడు శుక్ర.

ఆయన గుమ్మం దాటుతుండగా అరిచినట్లు అన్నాడు జాయచోడుడు.

"శుక్రా.. ఓ సందేహం.."

వెనుదిరిగి ఆగాడు శుక్ర.

"ఇంతకీ ఆమె.. రుద్రమదేవి ఆ ముగ్గురిని ఎక్కడ దాచినట్లు?"

అప్పుడు నవ్వాడు శుక్ర.

"చెప్పలేదు కదూ. ఇదే భవంతిలో. మీ ఈ పురనివాసం వెనుక జంతుకోష్టంలో.."

నోరు తెరిచాడు.

'ఎంత తెలివి చిన్నతల్లి.. ఇక్కడ ఉంటే మురారికి సందేహం రాదుగాక రాదు!'

"రుద్రమ.. నిజంగా.. అంత తెలివైనదా శుక్ర??"

"నిస్సందేహంగా! ఆమె ప్రతిభే కాకతీయ రాజ్యానికి మంచో చెడో అవుతుంది. అది కాలమే నిర్ణయిస్తుంది జాయా.."

నిష్క్రమించాడు శుక్ర. రాత్రంతా అలాగే ఉండిపోయాడు జాయచోడుడు. ఇదంతా తను యాత్రలో ఉన్నప్పుడు.. కొలని యుద్ధానికి ముందు జరిగింది. కొలని యుద్ధానికి మురారి రాలేదు. రుద్రమ అడిగిమరీ వచ్చింది. తన శక్తియుక్తులను నిరూపించుకుంది. వచ్చాకకూడా వాళ్లిద్దరూ ఎప్పటిలాగే ఆత్మీయుల్లా కలసిమెలసి కబురు చెప్పుకొంటూ కనిపిస్తున్నారు. కొలని యుద్ధ విశేషాలు రుద్రమ చెబుతుంటే.. అక్క శౌర్యప్రతాపాలను మెచ్చుకుంటూ మురారి వినడం.. చూసినప్పుడల్లా ఒళ్లు ఝల్లుమంటోంది జాయచోడునికి.

తండ్రిలా కూతురు! గుంభనంగా ఉంటుంది. ముఖంలో ఏ భావమూ కనిపించదు. వాడు తల్లి కొడుకు!

ఆమెలాగే ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాడు. కానీ, ఆమె అమాయకురాలు.. వీడు మాయకుడు!!

మరి తన సంగతి ఏమిటి.. మాటాపాటా లేని దేశీయ చిందు.. లేకుంటే నృత్తం! ఉద్వేగపు నటరాజనృత్తం!!

మరి ముయలకుడు ఎవరో?!

ఉన్నపళంగా రావాల్సిందిగా గణపతిదేవుని పిలుపు. 'ఇటీవల ఆయన అన్నీ కొంపలంటుకు పోయేలా చేస్తున్నారు. అన్నిటికీ జాయ.. జాయ..' రాస్తున్న తాళపత్ర రేఖను, గంటాన్ని పక్కకు విసిరేసి సణుక్కుంటూ బట్టలు సరిచూసుకుని కిందికి పరిగెత్తాడు జాయచోడుడు. వేగంగా విక్రమ తీసుకుపోగా, వెళ్లి ఆంతరంగిక మందిరంలో ఆయన ముందు నిలిచాడు. అక్కడున్న అతిథులు లేచి గౌరవంగా నిలబడ్డారు. నిడదవ్రోలు పాలకుడు ఇందుశేఖరుడు, ఆయన ధర్మపత్ని ఉదయాంబిక.. వారి రాజపురోహితుడు కాబోలు.. మరో పదిమంది.. బంధువులో బాంధవులో.. పూవులు పళ్లు నగలు బట్టలు వగైరా వగైరా..

విభ్రమగా చూశాడు జాయచోడుడు. ఎదురేగి ఇందుశేఖరుణ్ని హత్తుకున్నాడు.

"మిత్రమా! ఎన్నాళ్లకెన్నాళ్లకు.. నమస్కారం మహారాజ్ఞీ.. అంతా క్షేమమే కదా.."

గణపతిదేవుని ముఖంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఆనందకెరటాల ఉద్వేగం.. జాయచోడుడు ఎప్పుడూ చూడలేదు. నారాంబ కూడా పైనుంచి కిందివరకు కెరటాలపై పడవలా ఆనందంలో తేలియాడుతోంది.

ఏమిటి సంగతి?!!

ఇందుశేఖరుడు తన కుమారుడు రుద్ర భూపతికి గణపతిదేవుని రెండవ కుమార్తె రుద్రమదేవిని ధర్మపత్నిగా అభ్యర్థించడానికి వచ్చారు.. సకల లాంఛనాలతో!!

అందరిలో ఒకటే భావన.. కేవలం అంగీకారపు విస్మయానందం!

ఓ అంశంపై అందరిలో ఏకీభావం ఉంటుంది. కానీ గుర్తించడం జరగదు. ఎవరోఒకరు గుర్తించి ప్రకటిస్తే అందరూ తుళ్లిపడతారు..

'అరె.. ఇది నేనెందుకు ప్రతిపాదించలేదు' అని.

రుద్రమదేవిని యుద్ధభూమిలో క్లిష్టసమయంలో కాపాడి రక్షించిన వీరభద్రుడు.. రుద్రమకు చెబితే రెప్పలు బరువెక్కి కళ్లపై కూలిపోయాయి. అందరి చూపులూ ఆమె బుగ్గలపైకి వెళ్లగా.. అవి విరగపూచిన ఎర్రెర్రని పూలతోటల్లా ఉన్నాయి. రుద్రమ, రుద్రభూపతుల వివాహమా.. లిప్తకాలం కూడా ఆలస్యం లేదు. అంతా ఏకగ్రీవమే!!

ఈ వివాహ ప్రతిపాదన జాయచోడుణ్ని మరోవిధంగా కూడా ఆనందపరచింది. రుద్రమ అత్తారింటికి వెళ్లిపోతే మురారికి పోటీ అన్న భయమే ఉండదు. కాబట్టి ఎలాంటి రాద్ధాంతాలు చేయకుండా వినయవంతుడిలా పెద్దలమాట వింటాడు!

ఈ వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో రుద్రమదేవి, వీరభద్రుల వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

అక్క వివాహం అన్నీ తానై నిర్వహించాడు మురారి. అంతిమఘట్టం అప్పగింతలవేళ వెక్కివెక్కి ఏడ్చాడు. అప్పుడొక మురారి స్నేహితుడు అన్నాడు.

"చాలు. ఏడుపు ఆపు మురారి! నువ్వు ఆనందించాల్సిన సమయం ఇది. ఇక నువ్వే కాకతీయ సామ్రాజ్యానికి భావి సామ్రాట్టువి.."

మురారి మరింత ఆనందంగా దుఃఖించాడు!

తొమ్మిదవ అధ్యాయం : మన భరతముని!


పగలు మూడవ ఝామువేళ.. అనుమకొండ చల్లచల్లగా ఉల్లాసంగా అట్టహాసంగా ఉంది. అటూఇటూ కదులుతున్న జనవాహినితో ప్రధానవీధులన్నీ ప్రవహిస్తున్న మహానదుల్లా ఉన్నాయి. జాయచోడుని పురనివాసం. మొదటి అంతర్వులోని గవాక్షంవద్ద నిలబడి వీధులను పరికిస్తున్నాడు. అప్పుడే భోజనం ముగించాడు. రాస్తున్న 'వాద్యరత్నావళి' అంశాలు మదిలో తాళ లయగతుల్లో నృత్తిస్తున్నాయి. దగ్గరగా కుబుక్.. కుబుక్.. శబ్దాలు చేస్తోన్న కపోతాలు. కపోత పాలికలలో మెల్లగా కదలుతూ రెక్కలు విదుల్చుతూ తిరుగాడుతున్నాయి. వీధిలో మత్తగజాలపైనున్న అంబారీలు ఏనుగుల నడకకు అనుగుణంగా జాయచోడుని కంటిముందు ఊగుతూ పోతున్నాయి.

ఎంతగా ఎదిగింది అనుమకొండ?!

ఎటు చూసినా బహుళ అంతర్వుల భవనాలు. ఇటుక గోడలపై దూలాలు, దంతేలు వేసి కట్టిన.. ఒకటి, రెండు, మూడు, నాలుగు మిద్దెటింట్లు.. దూరంగా ఉన్నతంగా కొత్త కోట నిర్మాణాలు.. ఆకాశానికి తాకుతున్నట్లుండి జగద్విఖ్యాతి పొందుతున్న ద్వారతోరణాలు.. వీటిని దర్శించడానికే విదేశీయులు బృందాలుగా వస్తున్నారట. ఇటీవల స్థపతి రామప చెప్పాడు.

ఎవరో తన భుజానికి తాకుతూ నిలబడినట్లు.. కాకతి! గ్రంథరచనకు కూర్చున్నప్పుడు గంటం కదిలితే చాలు! కాకతి కనపడుతుంది. రాస్తూ ఉంటే ఎదురుగా నృత్తం ప్రారంభిస్తుంది.. ఆమె కోసం గజ్జె కడతాడు. ఆమెతో ఆడుతున్నట్లు మైమరచి ఆడతాడు. ఆ రసాస్వాదనతో మైమరుస్తాడు. అదే ఆమెతో కామకేళీ విలాస విభ్రమ సంగమ భాస్వంతం.. సముత్పన్న సమాగమ స్వయంతృప్తి! కనులు మూసుకున్నాడు తృప్తో అసంతృప్తో తెలియని ఆర్తితో.. ఇప్పటికీ దేవాలయాల్లో కాకతి కోసం వేయికళ్లతో వెదుకుతాడు. ప్చ్! ఆశ.. నిరాశ! కాదుకాదు.. నిరాశ కాదు కేవలం ఆశ! తప్పకుండా ఏదోరోజున ఎక్కడో ఏదో గుడిలో కనబడుతుంది నా కాకతి!! దీర్ఘంగా నిట్టూర్చాడు. వయస్సు పడమటికి మళ్లింది. ఒంటరి జీవితం. 'తిన్నావా తినలేదా?' అని అడిగే వారెవ్వరు.. పిల్లల కోసం హడావుడి పడిపోయే ఓ అమాయకురాలైన అక్క.. తెలుగు రాజ్యస్థాపనమే జీవనపరమావధిగా బతికే బావ.. వెనక అలికిడి.. చటుక్కున చేతులు మహావేగంగా కదిపి వెనుక దగ్గరగా వచ్చిన ఆ వ్యక్తిని పట్టి ఎత్తి గిర్రున తిప్పి దూరంగా విసిరివేయబోయాడు.

# జాయ సేనాపతి



చారిత్రక కాల్పనిక నవల

జరిగిన కథ : మఠియవాడలో మురారి దేవుడు, అతని మిత్రులు చేసిన గొడవ గురించి జాయ సేనానితో చెబుతున్నాడు శుక్ర. మిత్రులను, కొందరు సైనికులు, గూఢచారులను కూడగట్టి ఆ మఠియదారుడి కుటుంబం కోసం వెదికిస్తున్నాడు మురారి. అనుమకొండ మొత్తం జల్లెడపట్టి వెతికినా.. వాళ్ల ఆచూకీ లభించలేదు. ఇలా ఉండగా.. ఓ రోజు ఉదయం మురారి బృందంలోని ఓ మిత్రుడు పరుగున వచ్చి మురారి ముందు సాగిలబడ్డాడు. రాత్రి తమ ఇంటికి ఆ మఠియ మహిళ ఓ బృందంతో వచ్చిందనీ, వాళ్లపై దాడి చేసినందుకు తన కాలో చెయ్యో.. తీసేస్తామని బెదిరించినట్లు చెప్పాడు. 'నువ్వే రక్షించాలి మురారిదేవా..' అంటూ బావురుమన్నాడు.

"ఆలోచనలో పడ్డాడు మురారిదేవుడు.

ఇళ్లకు వెళ్లి బెదిరించడమే కాదు.. 'పోయి మురారికి చెప్పుకోండి!'

అనడమేంటి..?

ఆ మఠియదారు యుద్ధవీరుడు, అతని భార్యకూడా అలాంటిదే. బాగా ధైర్యస్తురాలుగా కనిపించింది. కానీ, వీళ్లు కనిపించకుండా దాక్కోవడం.. తన మిత్రుల ఇళ్లకు వెళ్లి కాలో చెయ్యో తీసేస్తామని హెచ్చరించడం.. ఆమె ఒక్కరివల్ల కాదు. ఎవరో మంచి యుద్ధ తంత్రజ్ఞులే వాళ్లకు సహాయంగా నిలబడ్డారు.

అక్క! రుద్రమదేవి!! మురారి ఆలోచనలన్నీ రుద్రమదేవి చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి.

అంతఃపురంలో ఆమెను వదలకుండా తిరిగాడు. ఆమె ఎప్పటిలాగే తమ్ముడితో తను చదువుకున్న గోళకీమఠ మిత్రురాళ్ల ముచ్చట్లు చెబుతోంది.

పగలు %-% రాత్రి ఇల్లువిడిచి వెళ్లలేదు.

నిద్ర మానుకుని మరీ కాపలా కాశాడు.

మురారి ఎంత ప్రయత్నించినా రుద్రమ వాళ్లను రక్షిస్తోంది అనడానికి లేశమైనా సాక్ష్యం దొరకబుచ్చుకోలేక పోయాడు. కానీ జాయా.. మరో వారం రోజుల్లో అతని మిత్రులందరికీ ఆమె కాలో, చెయ్యో తీయించి వేసింది. ఆ రోజున ఆ మఠియ కుటుంబంపై దాడి చేసిన మురారి మిత్రులకు ఇప్పుడు ఒక్కొక్కరికీ కాలో, చెయ్యో ఒకటి లేదు! ఇది వాస్తవం!" చెబుతూ ఆగాడు శుక్ర.

దిగ్గున లేచాడు జాయచోడుడు.

ఏమనాలో తెలియక కూర్చుండిపోయాడు.

మళ్లా లేచాడు. అటూఇటూ తిరిగాడు.

అప్పుడు మళ్లీ చెప్పాడు శుక్ర.. మంద్రస్వరంతో.

"ఇదొక దురదృష్టకర సంఘటన జాయా. ఇది.."

గబుక్కున అడిగాడు జాయచోడుడు.

"ఇది.. ఇది బావగారికి తెలిసే ఉంటుందా..??"

శుక్ర చెప్పేలోగా మళ్లీ ఆయనే అన్నాడు..

"తెలిసే ఉంటుంది. తెలియకుండా ఎలా ఉంటుంది? వేగులు అనుమకొండలో ఆకు కదిలినా ఆయన చెవిన వేస్తారు. కాబట్టి తెలిసే ఉంటుంది.. తెలిసే ఉంటుంది.."

తనలో తాను అనుకుంటున్నట్లు బాహాటంగా అనేశాడు. గణపతిదేవుని స్పందన ఏమిటోనని జాయచోడుని ఆందోళన.

జీవితంలో ఎన్నో మిట్టపల్లాలు చూశాడు జాయపుడు. ఎన్నో దెబ్బలు.. సుడిగుండాలు.. వడిసెల రాళ్లు.. కానీకానీ.. అవన్నీ తన జీవితాన్ని ప్రభావితం చేశాయి. ఇది దేవుడైన బావగారిని, కల్లాకపటం తెలియని అక్కను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అంతేకాదు.. ఈ ధోరణి కాకతీయ సామ్రాజ్యానికి వేరుపురుగు. సందేహం లేదు. ఇది పెరిగిపెరిగి.. చ చ్ఛ.. పెరగదు. పెరగకూడదు.

లేచి నిలబడ్డాడు. ఓ ఆలోచన అతణ్ని ఆహ్లాదపరిచింది. శుక్రతో అన్నాడు.

"ఏది ఏమైనా.. రుద్రమదేవికి పెళ్లి చేసి పంపిస్తే గొడవలు ఉండవు. ఉండవు కదూ శుక్రా! ఏమంటావ్??"

శుక్ర అవునని చెప్పాలని జాయచోడుని ఆరాటం. కానీ, శుక్ర అలా చెప్పలేదు.

"కానీ కానీ ప్రజల్లో ఓ వర్గం.. ముఖ్యంగా మఠియవాడ నివాసులు.. వణిజులు.. ముందు మగపిల్లవాడిగా ప్రకటించినట్లు రుద్రమదేవుడుగా ఆమె.. అయితేనే రాజ్యం బాగుంటుంది అని.."

మళ్లీ కూలబడ్డాడు జాయచోడుడు.

"మీరు ఆందోళన చెందవద్దు జాయా! భావి వారసుని గురించి తగిన ఆలోచన చేస్తారని మీకు విన్నవిద్దామని వచ్చాను.."

జాయచోడుడు నిశ్శబ్దంగా శూన్యంలోకి చూస్తున్నాడు. అప్పటికే రాత్రి రెండవజాము దాటుతోంది. రాత్రి మగతగా చీకటి దుప్పటిని మీదికి లాక్కుంటోంది. పహరా సైనికులు లయబద్ధంగా హెచ్చరికగా అరుస్తున్నారు. ఘటికలో గంటల శబ్దాలు వినవస్తున్నాయి. జాయచోడునికి నమస్కరించి వెనుదిరిగాడు శుక్ర.

ఆయన గుమ్మం దాటుతుండగా అరిచినట్లు అన్నాడు జాయచోడుడు.

"శుక్రా.. ఓ సందేహం.."

వెనుదిరిగి ఆగాడు శుక్ర.

"ఇంతకీ ఆమె.. రుద్రమదేవి ఆ ముగ్గురిని ఎక్కడ దాచినట్లు?"

అప్పుడు నవ్వాడు శుక్ర.

"చెప్పలేదు కదూ. ఇదే భవంతిలో. మీ ఈ పురనివాసం వెనుక జంతుకోష్టంలో.."

నోరు తెరిచాడు.

'ఎంత తెలివి చిన్నతల్లి.. ఇక్కడ ఉంటే మురారికి సందేహం రాదుగాక రాదు!'

"రుద్రమ.. నిజంగా.. అంత తెలివైనదా శుక్ర??"

"నిస్సందేహంగా! ఆమె ప్రతిభే కాకతీయ రాజ్యానికి మంచో చెడో అవుతుంది. అది కాలమే నిర్ణయిస్తుంది జాయా.."

నిష్క్రమించాడు శుక్ర.

రాత్రంతా అలాగే ఉండిపోయాడు జాయచోడుడు.

ఇదంతా తను యాత్రలో ఉన్నప్పుడు.. కొలని యుద్ధానికి ముందు జరిగింది. కొలని యుద్ధానికి మురారి రాలేదు. రుద్రమ అడిగిమరీ వచ్చింది. తన శక్తియుక్తులను నిరూపించుకుంది.

వచ్చాకకూడా వాళ్లిద్దరూ ఎప్పటిలాగే ఆత్మీయుల్లా కలసిమెలసి కబురు చెప్పుకొంటూ కనిపిస్తున్నారు. కొలని యుద్ధ విశేషాలు రుద్రమ చెబుతుంటే.. అక్క శౌర్యప్రతాపాలను మెచ్చుకుంటూ మురారి వినడం.. చూసినప్పుడల్లా ఒళ్లు ఝల్లుమంటోంది జాయచోడునికి.

తండ్రిలా కూతురు! గుంభనంగా ఉంటుంది. ముఖంలో ఏ భావమూ కనిపించదు. వాడు తల్లి కొడుకు!

ఆమెలాగే ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాడు. కానీ, ఆమె అమాయకురాలు.. వీడు మాయకుడు!!

మరి తన సంగతి ఏమిటి.. మాటాపాటా లేని దేశీయ చిందు.. లేకుంటే నృత్తం! ఉద్వేగపు నటరాజనృత్తం!!

మరి ముయలకుడు ఎవరో?!

ఉన్నపళంగా రావాల్సిందిగా గణపతిదేవుని పిలుపు.

'ఇటీవల ఆయన అన్నీ కొంపలంటుకు పోయేలా చేస్తున్నారు. అన్నిటికీ జాయ.. జాయ..'

రాస్తున్న తాళపత్ర రేఖను, గంటాన్ని పక్కకు విసిరేసి సణుక్కుంటూ బట్టలు సరిచూసుకుని కిందికి పరిగెత్తాడు జాయచోడుడు.

వేగంగా విక్రమ తీసుకుపోగా, వెళ్లి ఆంతరంగిక మందిరంలో ఆయన ముందు నిలిచాడు.

అక్కడున్న అతిథులు లేచి గౌరవంగా నిలబడ్డారు.

నిడదవ్రోలు పాలకుడు ఇందుశేఖరుడు, ఆయన ధర్మపత్ని ఉదయాంబిక.. వారి రాజపురోహితుడు కాబోలు..

మరో పదిమంది.. బంధువులో బాంధవులో.. పూవులు పళ్లు నగలు బట్టలు వగైరా వగైరా..

విభ్రమగా చూశాడు జాయచోడుడు. ఎదురేగి ఇందుశేఖరుణ్ని హత్తుకున్నాడు.

"మిత్రమా! ఎన్నాళ్లకెన్నాళ్లకు.. నమస్కారం మహారాజ్ఞీ.. అంతా క్షేమమే కదా.."

గణపతిదేవుని ముఖంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఆనందకెరటాల ఉద్వేగం.. జాయచోడుడు ఎప్పుడూ చూడలేదు. నారాంబ కూడా పైనుంచి కిందివరకు కెరటాలపై పడవలా ఆనందంలో తేలియాడుతోంది.

ఏమిటి సంగతి?!!

ఇందుశేఖరుడు తన కుమారుడు రుద్ర భూపతికి గణపతిదేవుని రెండవ కుమార్తె రుద్రమదేవిని ధర్మపత్నిగా అభ్యర్థించడానికి వచ్చారు.. సకల లాంఛనాలతో!!

అందరిలో ఒకటే భావన.. కేవలం అంగీకారపు విస్మయానందం!

ఓ అంశంపై అందరిలో ఏకీభావం ఉంటుంది. కానీ గుర్తించడం జరగదు. ఎవరోఒకరు గుర్తించి ప్రకటిస్తే అందరూ తుళ్లిపడతారు..

'అరె.. ఇది నేనెందుకు ప్రతిపాదించలేదు' అని.

రుద్రమదేవి %-% వీరభద్రుల వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో వారి వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

రుద్రమదేవిని యుద్ధభూమిలో క్లిష్టసమయంలో కాపాడి రక్షించిన వీరభద్రుడు..

రుద్రమకు చెబితే రెప్పలు బరువెక్కి కళ్లపై కూలిపోయాయి. అందరి చూపులూ ఆమె బుగ్గలపైకి వెళ్లగా.. అవి విరగపూచిన ఎర్రెర్రని పూలతోటల్లా ఉన్నాయి.

రుద్రమ, రుద్రభూపతుల వివాహమా.. లిప్తకాలం కూడా ఆలస్యం లేదు. అంతా ఏకగ్రీవమే!!

ఈ వివాహ ప్రతిపాదన జాయచోడుణ్ని మరోవిధంగా కూడా ఆనందపరచింది. రుద్రమ అత్తారింటికి వెళ్లిపోతే మురారికి పోటీ అన్న భయమే ఉండదు. కాబట్టి ఎలాంటి రాద్ధాంతాలు చేయకుండా వినయవంతుడిలా పెద్దలమాట వింటాడు!

ఈ వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో రుద్రమదేవి, వీరభద్రుల వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

అక్క వివాహం అన్నీ తానై నిర్వహించాడు మురారి. అంతిమఘట్టం అప్పగింతలవేళ వెక్కివెక్కి ఏడ్చాడు.

అప్పుడొక మురారి స్నేహితుడు అన్నాడు.

"చాలు. ఏడుపు ఆపు మురారి! నువ్వు ఆనందించాల్సిన సమయం ఇది. ఇక నువ్వే కాకతీయ సామ్రాజ్యానికి భావి సామ్రాట్టువి.."

మురారి మరింత ఆనందంగా దుఃఖించాడు!

తొమ్మిదవ అధ్యాయం : మన భరతముని!

పగలు మూడవ ఝామువేళ.. అనుమకొండ చల్లచల్లగా ఉల్లాసంగా అట్టహాసంగా ఉంది.

అటూఇటూ కదులుతున్న జనవాహినితో ప్రధానవీధులన్నీ ప్రవహిస్తున్న మహానదుల్లా ఉన్నాయి. జాయచోడుని పురనివాసం. మొదటి అంతర్వులోని గవాక్షంవద్ద నిలబడి వీధులను పరికిస్తున్నాడు. అప్పుడే భోజనం ముగించాడు. రాస్తున్న 'వాద్యరత్నావళి' అంశాలు మదిలో తాళ లయగతుల్లో నృత్తిస్తున్నాయి.

దగ్గరగా కుబుక్.. కుబుక్.. శబ్దాలు చేస్తోన్న కపోతాలు. కపోత పాలికలలో మెల్లగా కదలుతూ రెక్కలు విదుల్చుతూ తిరుగాడుతున్నాయి. వీధిలో మత్తగజాలపైనున్న అంబారీలు ఏనుగుల నడకకు అనుగుణంగా జాయచోడుని కంటిముందు ఊగుతూ పోతున్నాయి.

ఎంతగా ఎదిగింది అనుమకొండ?!

ఎటు చూసినా బహుళ అంతర్వుల భవనాలు. ఇటుక గోడలపై దూలాలు, దంతేలు వేసి కట్టిన.. ఒకటి, రెండు, మూడు, నాలుగు మిద్దెటింట్లు.. దూరంగా ఉన్నతంగా కొత్త కోట నిర్మాణాలు.. ఆకాశానికి తాకుతున్నట్లుండి జగద్విఖ్యాతి పొందుతున్న ద్వారతోరణాలు.. వీటిని దర్శించడానికే విదేశీయులు బృందాలుగా వస్తున్నారట. ఇటీవల స్థపతి రామప చెప్పాడు.

ఎవరో తన భుజానికి తాకుతూ నిలబడినట్లు.. కాకతి! గ్రంథరచనకు కూర్చున్నప్పుడు గంటం కదిలితే చాలు! కాకతి కనపడుతుంది. రాస్తూ ఉంటే ఎదురుగా నృత్తం ప్రారంభిస్తుంది.. ఆమె కోసం గజ్జె కడతాడు. ఆమెతో ఆడుతున్నట్లు మైమరచి ఆడతాడు. ఆ రసాస్వాదనతో మైమరుస్తాడు. అదే ఆమెతో కామకేళీ విలాస విభ్రమ సంగమ భాస్వంతం.. సముత్పన్న సమాగమ స్వయంతృప్తి!

కనులు మూసుకున్నాడు తృప్తో అసంతృప్తో తెలియని ఆర్తితో..

ఇప్పటికీ దేవాలయాల్లో కాకతి కోసం వేయికళ్లతో వెదుకుతాడు. ప్చ్! ఆశ.. నిరాశ! కాదుకాదు.. నిరాశ కాదు కేవలం ఆశ! తప్పకుండా ఏదోరోజున ఎక్కడో ఏదో గుడిలో కనబడుతుంది నా కాకతి!! దీర్ఘంగా నిట్టూర్చాడు.

వయస్సు పడమటికి మళ్లింది. ఒంటరి జీవితం. 'తిన్నావా తినలేదా?' అని అడిగే వారెవ్వరు.. పిల్లల కోసం హడావుడి పడిపోయే ఓ అమాయకురాలైన అక్క.. తెలుగు రాజ్యస్థాపనమే జీవనపరమావధిగా బతికే బావ..

**వెనక అలికిడి..**

చటుక్కున చేతులు మహావేగంగా కదిపి వెనుక దగ్గరగా వచ్చిన ఆ వ్యక్తిని పట్టి ఎత్తి గిర్రున తిప్పి దూరంగా విసిరివేయబోయాడు.

# చరిత్రను చెక్కిన అతివలు









అమెరికా అంతర్యుద్ధం ముగిసి బానిసత్వం రద్దయినా నల్ల జాతీయుల పట్ల వివక్ష తగ్గలేదు. అది చాలా సందర్భాల్లో అధికారికంగానే ఉండేది. ఆ పరిస్థితిని మార్చిందీ మరో మహిళే. బస్సుల్లో కొన్ని సీట్లలో (అవి ఖాళీగా ఉన్నా సరే) నల్ల జాతీయులు కూర్చోకూడదు అనే నిబంధనకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టిన రోసా పార్క్స్ అనే మహిళను అమెరికన్ పౌరహక్కుల ఉద్యమానికి ఆద్యురాలిగా భావిస్తారు. చెప్పడం మొదలుపెడితే చరిత్రను మార్చిన ఇలాంటి మహిళల జాబితా చాలా పెద్దగానే ఉంటుంది. %‘ఇంత బక్కప్రాణం రాసిన ఓ పుస్తకం యుద్ధానికి దారితీసిందంటే నమ్మలేకపోతున్నాను’ అమెరికన్ అధ్యక్షులలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన అబ్రహం లింకన్ అన్న మాటలివి. అంకుల్ టామ్స్ కేబిన్ పుస్తకంతో బానిసత్వానికి వ్యతిరేకంగా భావోద్వేగాలను రగిలించి అమెరికాలో అంతర్యుద్ధానికి బాటలువేసిన హేరియట్ బీచర్ స్టోవె ఆ రచయిత్రి. లింకన్ ఆ మాటలు అన్నాడా లేదా అన్న విషయం మీద సందేహాలు ఉన్నా ఆ పుస్తకం ప్రభావం మీద మాత్రం ఎవరికీ అనుమానం లేదు. మేడం క్యూరీ నుంచి సావిత్రిబాయి పూలే వరకు లోకం దృష్టినే మార్చేసిన స్త్రీమూర్తులు ఎందరో! రచయిత్రి అంటే అగాథా క్రిస్టీ, రాణి అంటే రుద్రమ, వ్యోమగామి అంటే సునీతా విలియమ్స్ ఇలా ఏ రంగాన్ని తల్చుకున్నా ఓ మహిళ పేరు గుర్తుకొచ్చి తీరుతుంది. మరి మహిళ అన్న కారణంగానే ఎన్ని అద్భుతాలు సాధించినా కూడా పట్టించుకోని పేర్ల సంగతేంటి! వారిని గుర్తుచేసుకోవాల్సిన అందరితో పంచుకోవాల్సిన సమయమిది! చెంగీజ్ ఖాన్! చరిత్రతో పరిచయం ఉన్నా లేకపోయినా ఆ పేరు విననివారు అరుదు. క్రూరమైన రాజుగానే కాదు సామ్రాజ్యాన్ని విస్తరించడంలోను, వ్యూహాలను రచించడంలోనూ తనకు తానే సాటి. చెంగీజ్ ఖాన్ తర్వాత ఆ ఉధృతిని కొనసాగించిన వారసుడు తన మనవడు కైదు. ఓపక్క తన రాజ్యాన్ని కాపాడుకోవడమే కాదు, చెంగీజ్ ఖాన్ మరో వారసుడైన కుబ్లయి ఖాన్‌తో ఆధిపత్య పోరులోనూ కైదు తలమునకలుగా ఉండేవాడు. ఆ పరిస్థితుల్లో తనకు అండగా నిలిచిన వ్యక్తి ‘కుటులున్’. ఎడారి ప్రాంతంలో, కరకు సైనికుల మధ్య, మగవాడి మాటే వినిపించాలనే పరిస్థితుల్లో కైదు బిడ్డ కుటులున్ గుర్రపు స్వారీ దగ్గర నుంచి కత్తియుద్ధం వరకు ప్రతి యుద్ధకళలోనూ ఆరితేరింది. అన్నిటికంటే ప్రత్యేకం ఏమిటంటే శత్రువుతో నేరుగా తలపడే మల్లయుద్ధంలో కుటులున్‌ని కొట్టినవాడు మంగోలియాలోనే లేడట. తన తండ్రితోపాటు నేరుగా యుద్ధభూమికి వెళ్లే కుటులున్ ఎన్నో సమరాల్లో తనకు విజయాన్నందించింది. యుద్ధంలోనే కాదు యుద్ధతంత్రం రచించడంలోనూ, రాజ్యాన్ని పాలించడంలోనూ కుటులున్ సలహాలను కైదు తు.చ. తప్పకుండా పాటించేవాడు. తనకు ఎంతోమంది మగపిల్లలు ఉన్నా%ొ% కుటులున్‌నే తన సింహాసనానికి వారసురాలిగా ప్రకటించాడనే కథా వినిపిస్తుంది. అంతటి శక్తిమంతురాలిని సైతం చరిత్ర విస్మరించింది. ప్రతి రాజు గురించీ, తను స్థాపించిన వంశాల గురించీ, అందులోని సవాలక్ష రాజుల గుణగణాల గురించీ వివరించే చరిత్రకారులు కుటులున్ ఉన్న విషయాన్నే మర్చిపోయారు. మార్కోపోలో తన యాత్రాసాహిత్యంలో కనుక కుటులున్ గురించి చెప్పి ఉండకపోతే అసలు అలాంటి వ్యక్తి ఉందనే విషయం కూడా ఎవరికీ తెలిసి ఉండేది కాదు. వైద్యం నుంచి విజ్ఞానం వరకు మానవజాతి మనుగడ సాగించిన ప్రతీ రంగంలోనూ ఇలాంటి ఉదాహరణలు కనిపిస్తూనే ఉంటాయి. అణువణువునా అలసత్వం! ఈమధ్య వచ్చిన ఓపెన్‌హైమర్ సినిమాతో అందరికీ అణుబాంబు వెనుక ఉన్న ప్రయత్నాల గురించి తెలిసింది. అందుకోసం ఆరంభించిన ‘మేన్‌హటన్ ప్రాజెక్ట్’ గురించీ తెలిసింది. అయితే ఇందులో షెన్ షియంగ్ గురించి ఎవరికీ తెలియనే తెలియదు. నిజానికి షెన్ లేకపోతే ఈ ప్రాజెక్ట్ అసలు ముందుకు కదిలేదే కాదు. ఐన్‌స్టీన్ సైతం అసాధ్యం అనుకున్న క్వాంటం ఎంటాగిల్‌మెంట్ అనే సిద్ధాంతాన్ని షెన్ నిరూపించారు. యురేనియంని వేర్వేరు ఐసోటోప్స్‌గా విడగొట్టారు. విచిత్రం ఏమిటంటే%ొ% అణువుల మీద తను చేసిన ఓ పరిశోధనకుగాను తన శిష్యులైన ఇద్దరు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి దక్కింది కానీ, తన పేరు కూడా బయటకు రానివ్వలేదు. ప్రత్యేకించి విన్నప్పుడు ఈ వివక్ష మరీ కఠినంగా ఉండవచ్చు కానీ%ొ% కాస్త లోతుగా గమనిస్తే చరిత్ర మరుగుపరచిన ఇలాంటి మహిళా శాస్త్రవేత్తల జాబితా చాలా పెద్దగానే కనిపిస్తుంది. వాటిలో ప్రముఖంగా వినిపించే మరో పేరు రోసాలిండ్ ఫ్రాంక్లిన్. మన శరీరం జన్యువులు అనే నిచ్చెనలాంటి పదార్థాలతో నిర్మితం అయ్యిందని ప్రతిపాదించడమే కాకుండా, ఏకంగా వాటి ఫొటోనూ తీశారు రోసాలిండ్. అంతేకాదు! తను చేసిన పరిశోధనల ఆధారంగానే విషవాయువులను ఎదుర్కొనే గ్యాస్ మాస్కులను సైన్యం రూపొందించగలిగింది. వైరస్‌ల మీద రోసాలిండ్ చేసిన సూత్రాల ఆధారంగా పరిశోధన చేసినవారికీ నోబెల్ దక్కింది. తను మాత్రం అనామకంగా మిగిలిపోయింది. ఇప్పుడు మనం రోజూ తల్చుకునే భూతాపానికి కారణమైన ‘గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్’ను కూడా ఓ మహిళా శాస్త్రవేత్తే కనుగొన్నారు. తన పేరు యూనిస్ ఫుట్. ఓ వైజ్ఞానిక సమావేశంలో మహిళలకు ప్రవేశం లేకపోవడంతో తన స్నేహితుడిని బతిమాలి, తన సిద్ధాంతాన్ని అక్కడ వినిపించారు యూనిస్. ఇంత జరిగినా అదే సిద్ధాంతాన్ని మూడేళ్ల తర్వాత ప్రతిపాదించిన ఓ మగ శాస్త్రవేత్త పేరు మీదుగా గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ చలామణి అవుతున్నది. వీళ్లే కాదు! క్షయవ్యాధికి, ఆ మాటకు వస్తే ఏ వ్యాధికైనా ఉండే మందును నేరుగా రక్తంలోకి కలవగలిగే ఇంజెక్షన్‌లా మార్చే పద్ధతిని కనుగొన్న అలిస్ బాల్‌బీ మనుషుల్ని అంతరిక్షంలోకి పంపడంలో నాసాకు ఉపయోగపడేలా సిద్ధాంతాలు రూపొందించిన గణిత శాస్త్రవేత్త కేథరిన్ జాన్సన్‌బీ ఇచ్చిపుచ్చుకోవడంలో మనిషి తత్వం గురించి అనూహ్యమైన సిద్ధాంతాలు వెలువరించిన ఆర్థికవేత్త ఎలినార్ ఆస్ట్రామ్‌బీ పల్సర్స్ అనే వింత తారలను కనుగొన్న జోసెలిన్ బెల్ వీళ్లందరి పేర్లూ విజ్ఞానశాస్త్రంలో ఉన్నవారికి కూడా తెలియకపోవచ్చు. పైగా వీళ్లలో ప్రతి ఒక్కరిదీ ఓ కన్నీటి గాథ. కేథరిన్ ఓ ల్యాబ్ ప్రమాదంలో చనిపోతే ఆమె సిద్ధాంతాన్ని తన పేరున ఆపాదించుకున్నాడు ఓ ప్రబుద్ధుడు. ఎలినార్ సిద్ధాంతాలన్నీ ఆచరణలో అద్భుతాలు చేశాక కానీ తనకు గుర్తింపు రాలేదు. మైళ్ల కొద్దీ పేపర్లను పరిశీలించిన జోసెలిన్ పల్సర్లను కనుగొంటే, తన పై అధికారికి నోబెల్ దక్కింది. ఈ వివక్ష కేవలం శాస్త్రవేత్తల విషయంలో మాత్రమే కాదు. మొదట్లో చెప్పుకొన్నట్టుగా రాణుల దగ్గరనుంచీ రచయిత్రుల వరకూ మహిళల ప్రతిభను ఓరకంటితో కూడా చూడని నిర్లక్ష్యం చరిత్రపుటల్లో స్పష్టంగా కనిపిస్తుంది. చారిత్రక తవ్వకాల్లో బయటపడిన తొలి రచన ‘ఎన్‌హెడున’ అనే మహిళదే అని చెబుతున్నారు. క్రీస్తుపూర్వం రెండువేల సంవత్సరంలోనే తను మట్టి పలకల మీద రాసిన పద్యాలు, స్తోత్రాలు బయటపడ్డాయి. మార్కోపోలో కంటే వెయ్యేళ్ల ముందుగా యాత్రాసాహిత్యాన్ని రాసిన ఎగేరియా గురించీ ఎవరికీ తెలియదు. టిబెట్ మీద చైనీయుల దురాక్రమణను అడ్డుకునేందుకు 600 మంది వీరులతో కదం తొక్కిన ‘అని పచెన్’ ఇప్పటికీ మనకు అపరిచితురాలే.

### మన సంగతేంటి?

భారతీయ సమాజంలో స్త్రీల పట్ల వివక్ష గురించి సానుకూలంగానూ, ప్రతికూలంగానూ వాదించే విశ్లేషణలు కొత్తేమీ కాదు. కానీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివక్షే ఇక్కడా కాస్త ఎక్కువ తక్కువగా ఉందనే విషయాన్ని ఒప్పుకోక తప్పదు. రాణులకూ తప్పలేదు: మన చరిత్రలో రాజులకే కాదు%ొ% రాణుల పాత్రకీ కొదవలేదు. దాతృత్వానికి దీటైన అహల్యాబాయి హోల్కర్, ఢిల్లీ సుల్తానత్‌ను ఏలిన రజియా పేర్లు అందరికీ పరిచయమే. కానీ శాతవాహన వంశం కుప్పకూలిపోకుండా నిలబెట్టిన నయనిక కేవలం చరిత్ర విద్యార్థులకే పరిచయం. తన భర్త మొదటి శాతకర్ణి అర్ధంతరంగా చనిపోయిన తర్వాత, కుమారుడిని గద్దె మీద ఉంచి పాలించిన వ్యక్తిగా నయనికను గౌరవిస్తారు. కానీ నయనికతో పాటుగా కశ్మీరును పాలించిన రాణి సుగంధ, రాజా విక్రమాదిత్యుడి కూతురిగా తనకు దీటుగా 20 ఏళ్లు పాలించిన ప్రభావతి%ొ% ఇలా మనం మర్చిపోయిన రాణుల జాబితా కూడా పెద్దదే! ముగ్గురు వైద్యుల కథ: ఆనంది గోపాల్, కాదంబిని గంగూలి, రుక్మాబాయి. ఈ మూడు పేర్లు కొత్తగా వినిపించవచ్చు. కానీ ఆడపిల్లలు చదువుకోవడమే అసాధ్యం అనే రోజుల్లోనే సవాలక్ష పరిమితులను, అవమానాలను ఎదుర్కొని డాక్టర్ పట్టా పొందిన తొలి భారతీయ మహిళలు వీరు. 1886లో డాక్టర్ అయిన ఆనందిబాయి, ప్రసవసమయంలో మహిళలకు సరైన చికిత్స అందాలనీ%ొ% దానికోసమే తన వృత్తి సాయపడాలనీ అనుకున్నారు. కానీ తన కల నెరవేరకుండానే 21 ఏళ్లకే చనిపోయారు. అదే ఏడాది డాక్టర్ డిగ్రీ అందుకున్న మరో వ్యక్తి కాదంబిని మాత్రం సుదీర్ఘకాలం ప్రాక్టీస్ చేయడమే కాకుండా అసోం తేయాకు కార్మికుల దగ్గర నుంచి, బీహార్ బొగ్గు కార్మికుల వరకూ పేదల ఆరోగ్యం కోసం అసాధారణ కృషి చేశారు. కాదంబిని కాలంలోనే వైద్యవృత్తి చేపట్టిన రుక్మాబాయిది మరో సాహసగాథ. బలహీన వర్గాల నుంచి వచ్చిన రుక్మాబాయి వైద్యపట్టా అందుకోవడమే కాకుండా వివాహ వ్యవస్థలో ఉన్న లోపాల మీద ఆమె చేసిన పోరాటంతోనే %ూస్త్రవ శీట జశీఅంవత్ ూాష్% అనే చట్టం కూడా రూపొందింది. నిశ్శబ్దంగా నేలకొరిగిన యోధులు: స్వేచ్ఛ ఎంత విలువైందో దాన్ని కోల్పోయినప్పుడే తెలుస్తుంది. అందుకే ఇప్పటికీ మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల గురించి తల్చుకుంటూనే ఉంటాం. కానీ అందులో మహిళల శాతం తక్కువే. అలాగని వారి పాత్రకేమీ కొదవ లేదు. మనం గాంధీ పేరు విన్నాం కానీ ‘బుడీ గాంధి’ (వృద్ధ గాంధి) అనే పేరు విని ఉండం కదా! తన అసలు పేరు మాతంగిని హజ్రా. గాంధీజీ బోధనల స్ఫూర్తిగా సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహంలాంటి ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఓసారి తనే స్వయంగా ఆరువేల మందిని కూడగట్టుకుని ఓ ఊరేగింపును తలపెట్టారు. వేలమందిని ముందుండి నడిపిస్తున్న మాతంగిని మీద పోలీసులు తూటాలు పేల్చినా సరే జెండా పట్టుకునే నేలకొరిగారు. క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా అసోంలో భారతీయ జెండాతో ముందుకు నడుస్తూ, బ్రిటిషర్లకు వ్యతిరేకంగా నినదిస్తూ తుపాకులకు బలైన మరో మహిళ కనకలతా బారువా. తన వయసు 18 ఏళ్లే. వీరే కాదు తన పక్కనే నడుస్తున్న భర్త చనిపోయినా, ఊరేగింపును ముందుకు నడిపించిన తారారాణిబీ ఉరిశిక్ష పడిన కొడుకును చూసి నిబ్బరంగా ఉండమని ధైర్యం చెప్పిన మూల్‌మతి ఇలా స్వాతంత్ర్య పోరాటంలో అడుగడుగునా అండగా నిలిచిన మహిళలు ఎందరో. అంతదాకా ఎందుకు! మగవారు తూటాలకు నేలకొరిగినా, జైళ్లలో మగ్గినా ఇంటిని చూసుకుంటూ పిల్లలకు దేశభక్తిని నూరిపోస్తూ మరో తరాన్ని పోరుకు సిద్ధం చేసిన స్త్రీలను ఎలా మర్చిపోగలం. రష్యన్ విప్లవంలో ఇలాంటి వీరవనితలకు సంకేతంగా మాక్సిం గోర్కి రాసిన ‘అమ్మ’ నవల ఓ సంచలనం. అలాంటి అమ్మలు మనకు అడుగడుగునా ఉన్నారు! వారిని మర్చిపోయాం అంతే! మునుపటితో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగాలు చేసే స్త్రీల శాతం, చదువుకునే బాలికల సంఖ్య, నాయకత్వ స్థానంలో ఉన్న మహిళల స్థాయుల్లో మార్పు కచ్చితంగా ఉంది. కానీ ఇప్పటికీ వివక్ష నేరుగా కాకున్నా నిశ్శబ్దంగా మహిళల ఎదుగుదలను, ప్రయాణాన్ని ప్రభావితం చేస్తూనే ఉంది. ఇంట్లో తెలిసో తెలియకుండా మాట్లాడే మాటల దగ్గర్నుంచీ పనిచేసే మహిళల ప్రతిభను గుర్తించడంలో అలసత్వం వరకు అసమానత వివిధ రూపాల్లో ఉంది. దాన్ని గుర్తించి సరిదిద్దుకోవాల్సిన సమయమిది. లేకపోతే మరో పదేళ్ల తర్వాత మరో కథనం రాసేటప్పుడు కంప్యూటర్ యుగం సైతం గుర్తించని మహిళల ప్రతిభ అని మరో విశ్లేషణ చేసుకునే దుస్థితి వస్తుంది.

### కంప్యూటర్ యుగం తన చలవేనా!

కంప్యూటర్ లేని లోకాన్ని ఊహించలేం. అదేవిధంగా తను లేని కంప్యూటర్‌నీ ఊహించలేం. అది బిల్‌గేట్సో, స్టీవ్ జాబ్సో కాదు%ొ%. అడా లవ్‌లేస్! ప్రముఖ కవి బైరన్ కుమార్తె అడా. తనకు కొడుకు పుడతాడని తెగ ఆశపడిన బైరన్, అడా జననంతో చిరాకుపడిపోయాడు. పసివయసులోనే తనను, తల్లిని ఇంటి నుంచి బయటకు పంపేశాడు. తండ్రి నిరాదరణ, తల్లిదండ్రుల మధ్య గొడవలు, అనారోగ్యాల మధ్య అడా చదువులో సాంత్వన వెతుక్కుంది. ఆ ఆసక్తితోనే ప్రముఖ శాస్త్రవేత్త చార్లెస్ బాబేజ్‌తో స్నేహం చేసింది. బాబేజ్ రూపొందించిన యంత్రాన్ని తొలి కంప్యూటర్‌గా అందరూ పరిగణిస్తారు. నిజానికి ఆ యంత్ర రూపకల్పన వెనకాల బాబేజ్ ఉద్దేశం, లెక్కల్ని మరింత సులభతరం చేయడం. కానీ అడా అలా కాదు! ఆ యంత్రం అద్భుతాలు చేయబోతున్నదని తను ఊహించింది. దాన్ని ప్రచారం చేసేందుకు వ్యాసాలు రాసింది. అప్పటి శాస్త్రలోకం ఓ జడపదార్థంగా భావిస్తున్న ఆ యంత్రాన్ని అందరికీ పరిచయం చేసింది. అంతేకాదు! దాన్ని ఎలా వినియోగించుకోవచ్చో చెబుతూ అడా రాసిన ఓ అల్గారిథమ్‌ను చరిత్రలోనే తొలి కంప్యూటర్ ప్రోగ్రాంగా పరిగణిస్తారు.

వివక్ష ఉంది అందుకు కారణం లేదు!

లోకాన్ని మార్చిన శాస్త్రవేత్తలు ఎవరు? అని గూగుల్‌ని అడిగితే ఇంచుమించుగా మగవారి ఫోటోలే చూపిస్తోందా! ఒక వృత్తి గురించో, సందర్భం గురించో అడిగితే మగవారి బొమ్మలే కనిపిస్తున్నాయా! సామాజికంగా మనం దేనికైతే ప్రాముఖ్యం ఇస్తామో దానినే ఇంటర్నెట్ ప్రతిఫలిస్తుంది. ఆ ఫలితాలనే మళ్లీ మనం తలకెత్తుకుంటాం. ఇలా కంప్యూటర్ యుగంలోనూ వివక్ష ఓ విషవలయంలా మారుతోందని పరిశోధకులు కనుగొన్నారు. రంగాల్లో మహిళల పట్ల తీవ్ర వివక్ష ఉందని చెప్పక్కర్లేదు. ఇందుకు పాఠశాలే తొలి వేదికగా మారడం బాధాకరం. ఉపాధ్యాయులు లెక్కల్లో మగపిల్లలను ప్రోత్సహించినంతగా, వారి పనితీరును బేరీజు వేసినంతగా ఆడపిల్లలను పట్టించుకోవడం లేదని న్యూయార్క్ యూనివర్సిటీలో జరిగిన ఓ పరిశోధన తేల్చింది. ఆ ప్రభావం వారి మార్కుల మీద కనిపించగానే, ఆడపిల్లలకు లెక్కలు రావు అని తేల్చేస్తున్నారు. అసలు లెక్క వివక్షే! మగవారు ఏడవకూడదు, ఏడ్చినా వినిపించకూడదనే భావన మనకు కొత్త కాదు. దీని మూలం పసివయసులో ఉండటమే ఆశ్చర్యం. పిల్లల ఏడుపు పెద్దగా, అసౌకర్యంగా వినిపిస్తే అది కచ్చితంగా ఆడపిల్లల ఏడుపే అనీ అదే సన్నగా, నిదానంగా వినిపిస్తే మగవారి ఏడుపని అందరూ అనుకుంటారట. ఆడపిల్లలు రిస్క్ తీసుకోవడానికి భయపడతారు. అందుకే వాళ్లు చాలా వృత్తులకు అనర్హులు అనేది ఓ బలమైన భావన. స్వీడన్ పరిశోధకులు ఇది తప్పని తేల్చారు. సామాజిక పరిమితులు కనుక లేకపోతే ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో ఆడ, మగ అనే తేడా లేదని విశ్లేషించారు. 15–20 ఏళ్ల లోపు కొందరు మహిళల మనస్తత్వాన్ని నిశితంగా గమనించాక చెప్పిన మాట ఇది. ఆడపిల్లలు తక్కువ అని చెప్పే కబుర్లన్నీ తప్పని నిరూపిస్తున్నాయి పరిశోధనలు. మరోవైపు చిత్రంగా భాషా నైపుణ్యాల విషయంలో మగపిల్లలతో పోలిస్తే ఆడపిల్లలే మరింత చురుగ్గా ఉండగలరని నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీ పరిశోధకులు అంటున్నారు. తప్పులు లేకుండా రాయడం, వాక్యనిర్మాణం లాంటి భాషాపరమైన అంశాలలో బాలికలదే పైచేయి అని స్కాన్ ఆధారంగా నిరూపించారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ ఈ నాలుగు రంగాలను కలిపి అంటారు. ఈ రంగాల్లో రాణించాలంటే చాలా తెలివితేటలు ఉండాలని, అది మగవారికే సాధ్యమని ఓ అభిప్రాయం. అందుకే ఈ రంగాల్లో ఇంట్లో ఆడపిల్లలను చదివించేందుకు కానీ అందులో ఉపాధిలో ప్రోత్సహించేందుకు కానీ అంతగా చొరవ చూపడం లేదు. జెండర్ గ్యాప్ రిపోర్ట్ అనే నివేదిక ప్రకారం 146 దేశాల్లోని ఈ అసమానతను గ్రహించే ప్రయత్నం చేసింది. ఊహించనట్టుగానే కేవలం 29.2 శాతం మహిళలు మాత్రమే ఈ రంగాల్లో నిలదొక్కుకుంటున్నారు. మిగతా రంగాల్లో ఇది 49.3 శాతం ఉంది. దీన్నిబట్టి ఎంతటి వివక్ష ఉందో గ్రహించవచ్చు. మరీ ముఖ్యంగా లెక్కలు, సివిల్ ఇంజినీరింగ్ వంటి రంగాల్లో ఈ వివక్ష మరింత స్పష్టంగా కనిపించింది. ఇలాంటి గణాంకాలన్నీ చూసిన కొందరు శాస్త్రవేత్తలకు అసలు నిజంగానే లెక్కల్లాంటి అంశాలను నేర్చుకోవడంలో ఆడ, మగ తేడా ఉంటుందా అనే అనుమానం వచ్చింది. దానికోసం విస్కిన్‌సన్ విశ్వవిద్యాలయం పరిశోధకులు 86 దేశాల్లో లెక్కలు చదువుకునే విద్యార్థులను గమనించారు. ఛాందసంగా ఉండే ప్రాంతాల్లో ఆడపిల్లల లెక్కల నైపుణ్యం కాస్త తక్కువగానే కనిపించింది. అదే అభివృద్ధి చెందిన/చెందుతున్న దేశాల్లో ఆడపిల్లలు గణితశాస్త్రంలో మగవారితో సమానంగా నిలిచారు. దీన్నిబట్టి సమాజం కనుక సమానంగా ప్రోత్సహిస్తే%ొ% ఏ నైపుణ్యంలో అయినా లింగపరమైన ఎక్కువతక్కువలు ఉండవని తేలింది.

## మనకొద్దీ మోనోడైట్




బరువు తగ్గాలనుకునేవాళ్లు రకరకాల డైట్ ప్లాన్‌లు ఫాలో అవుతుంటారు. పక్షం రోజులు పని గట్టుకొని కడుపు మాడ్చుకుంటారు. లాభం లేదనుకొని మళ్లీ వెనక్కి తగ్గుతారు. కానీ, వెయిట్ లాస్ కోసం తహతహలాడుతున్న వారికోసం ఇప్పుడు నయా ట్రెండ్ ఒకటి పరిచయమైంది. అదే మోనో డైట్. ఈ విధానంలో రోజంతా గానీ, ఒక భోజనంలో గానీ ఒకే రకమైన ఆహారం తీసుకోవడమే మోనో డైట్ సూత్రం. ఉదాహరణకు ఒక రోజు కేవలం అరటిపళ్లు మాత్రమే ఆరగించాలి. ఇంకోరోజు కేవలం గుడ్డు వెరైటీలపై ఆధారపడాలి. ఇలా చేయడం వల్ల సులువుగా బరువు తగ్గొచ్చని కొందరు చెబుతున్నారు. హాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు చాలామంది సెలెబ్రిటీలు దీన్ని ఫాలో అవుతున్నారు. ఆ స్టార్లను అభిమానించే వాళ్లు సైతం ఈ విధానానికి జై కొడుతున్నారు. ఈ పద్ధతిలో బరువు తగ్గడం సాధ్యమేనా అంటే.. భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

### కీడే ఎక్కువ

మొదట్లో బరువు తగ్గినట్టు అనిపించినా, మోనోడైట్ వల్ల నష్టాలే ఎక్కువ అంటున్నారు పోషకాహార నిపుణులు. ‘ఈ డైట్ వల్ల శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలూ అందవు. ఫలితంగా దీర్ఘకాలంలో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి’ అని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, మోనోడైట్ వల్ల శరీర మెటబాలిజం మందగిస్తుంది. సరైన ప్రొటీన్లు, ఫైబర్ లేని ఆహారం వల్ల కండరాల శక్తి తగ్గుతుంది. బరువు తగ్గడం మాట అటుంచితే.. జీవక్రియలు పట్టు తప్పే ప్రమాదం ఉందంటున్నారు. పైగా, ఈ తరహా డైట్‌ను మొదట్లో ఉత్సాహంగా పాటించినా.. పోనుపోనూ బోర్ కొట్టేస్తుంది. ఇలాంటి షరతులతో కూడిన డైట్ దీర్ఘకాలం కొనసాగించడం సాధ్యం కాదంటున్నారు నిపుణులు. మొండిగా పాటించినా.. మోనోడైట్ వల్ల ప్రయోజనాల కన్నా దుష్పరిణామాలే ఎక్కువని వాళ్లు తేల్చి చెబుతున్నారు.

### కొవ్వు కరగదు

కొన్ని రోజులపాటు ఈ డైట్ ఫాలో అయితే బరువు తగ్గినట్టు అనిపించవచ్చు. కానీ, ఇది ఎక్కువగా శరీరంలో నీటిని తగ్గిస్తుందే కానీ, కొవ్వును కరిగించదని నిపుణులు చెబుతున్నారు. మళ్లీ రెగ్యులర్ డైట్‌కు మళ్లినప్పుడు మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుందని అంటున్నారు. కాబట్టి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, తగినంత శారీరక శ్రమ చేస్తుంటే.. క్రమపద్ధతిలో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. అందువల్ల, మోనోడైట్‌కు బదులుగా పోషకాలన్నీ సమతులంగా ఉండే ఆహారం తీసుకుంటేనే మేలు.

## రక్తాన్ని పలుచగా చేసే ఆహారాలు
## ఇవి తరచూ తీసుకుంటే గుండె పోటు రాదు

మన శరీరంలో జీర్ణాశయం జీర్ణం చేసే ఆహారాలలో ఉండే పోషకాలను రక్తం గ్రహించి శరీర భాగాలకు చేరవేస్తుంది. అలాగే ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. రక్తం మనకు ఇంధనం లాంటిది. కానీ కొన్ని కారణాల వల్ల రక్త నాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. దీర్ఘకాలంలో ఇలా జరిగితే గుండె పోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. కనుక రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. అందుకు గాను రక్తాన్ని పలుచగా చేసే ఆహారాలను మనం తరచూ తినాలి. దీంతో రక్త నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూసుకోవచ్చు. అయితే అందుకు ఏయే ఆహారాలు ఉపయోగపడతాయో ఇప్పుడు తెలుసుకుందాం. వీటిని తినడం వల్ల రక్తనాళాలు క్లియర్ అవడమే కాక గుండె ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది.

### చేపలు, పసుపు..

వారంలో కనీసం 2 లేదా 3 సార్లు చేపలను తింటే గుండె పోటు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లామేటరీ సమ్మేళనాలుగా పనిచేస్తాయి. దీని వల్ల రక్తనాళాలు వాపులకు గురికాకుండా ఉంటాయి. దీంతో రక్తం పలుచబడుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నివారించవచ్చు. అలాగే పసుపును తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ప్లేట్‌లెట్ సమ్మేళనంగా పనిచేస్తుంది. దీని వల్ల రక్తం పలుచగా మారుతుంది. నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీని వల్ల గుండె పోటు నివారించబడుతుంది.

### బెర్రీలు, డార్క్ చాకొలెట్లు..



బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. బ్లూబెర్రీలు, చెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు ఈ కోవకు చెందుతాయి. వీటిల్లో ఉండే యాంటీ ప్లేట్‌లెట్ లక్షణాలు రక్తాన్ని పలుచగా చేసి రక్తం గడ్డకట్టకుండా చూస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించబడుతుంది. అలాగే డార్క్ చాకొలెట్‌లను తింటున్నా ఫలితం ఉంటుంది. డార్క్ చాకొలెట్లలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే రక్తం పలుచగా మారుతుంది. రక్త నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా ఉంటుంది. డార్క్ చాకొలెట్లను తింటే గుండె పోటు రాకుండా నివారించవచ్చు. అదేవిధంగా ఆలివ్ ఆయిల్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇందులో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తాన్ని పలుచగా చేసి రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా పలు ఆహారాలను తీసుకోవడం వల్ల గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## సెంటుతో చేటు



ఇంటి నుంచి బయటికి అడుగెయ్యాలంటే.. ఒంటికి సెంటు కొట్టాల్సిందే. చెమట వాసన రావొద్దన్నా, శరీరం సువాసనలు వెదజల్లాలన్నా.. బాడీ మొత్తం ‘బాడీ స్ప్రే’ చేసుకోవాల్సిందే! శరీరమే కాదు.. గది కూడా కమ్మటి వాసనలతో నిండిపోవాలని రూమ్ స్ప్రేలూ వాడేస్తున్నారు. ఈ సువాసనలు మనసుకు హాయినిస్తాయి. కానీ, ఆరోగ్యానికి చేటు తెస్తాయి. ఇప్పుడొస్తున్న అనేక రకాల పర్ఫ్యూమ్స్, రూమ్ ఫ్రెష్‌నర్ల తయారీలో ప్రమాదకర రసాయనాలను వాడుతున్నారు. విభిన్నమైన సువాసనల కోసం, అవి ఎక్కువ సమయంపాటు తాజాగా ఉండటం కోసం.. బెంజీన్, ట్కస్టైరిన్, ఫార్మాల్డిహైడ్, థాలేట్స్, వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ లాంటివి విరివిగా కలిపేస్తున్నారు. ఈ రసాయన సమ్మేళనాలు శ్వాసకోశ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కొన్ని చర్మానికి హాని చేస్తే.. మరికొన్ని క్యాన్సర్‌కు దారితీస్తాయి.

బెంజీన్: బాడీ స్ప్రే సువాసనలు ఎక్కువ సమయంపాటు శరీరంపై ఉండేందుకు ‘బెంజీన్’ అనే రసాయనాన్ని వాడతారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే బెంజీన్‌ను ‘కార్సినోజెన్’గా ప్రకటించింది. అంటే.. దీనిని దీర్ఘకాలంపాటు వాడితే క్యాన్సర్‌కు గురయ్యే ప్రమాదం ఉంది.

**స్టైరిన్:** ఇది ఓ క్యాన్సర్ కారకం. శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చికాకును కూడా కలిగిస్తుంది.

**థాలేట్స్:** సువాసనలు ఎక్కువసేపు ఉండేందుకు ఎయిర్ ఫ్రెష్‌నర్లలో వీటిని వాడుతుంటారు. ఇవి మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను ప్రేరేపిస్తాయి. ఫలితంగా.. సంతాన సమస్యలు పెరుగుతాయి. పిండాల ఎదుగుదలపైనా ప్రభావం చూపుతాయి.

**ఎసిటాల్డిహైడ్:** ఇది నాడీవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీర్ఘకాలంలో క్యాన్సర్‌కు దారితీస్తుంది. వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్: వీటిని ఎక్కువగా రూమ్ ఫ్రెష్‌నర్ల తయారీలో వాడుతారు. ఇవి శ్వాసకోశ సమస్యలతోపాటు కళ్లు, ముక్కు, గొంతు భాగాల్లో చికాకు కలిగిస్తాయి.

## ఎండాకాలంలో సోలార్ ప్యానెళ్ల హవా..
## రికార్డు దాటిన టాటా రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్లు



గృహ విద్యుత్తు దాదాపుగా ప్రతి రాష్ట్రంలోనూ వినియోగదారులకు భారంగానే మారుతోంది. ఈ నేపథ్యంలో గృహ వినియోగదారులకు పాతికేళ్ల వరకు పైసా కరెంటు బిల్లు కట్టనవసరం లేకుండా.. ఇంటికి రాయితీపై తక్కువ ఖర్చుతో సౌర విద్యుత్తు వెలుగులు పంచే ఒక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. దీనికి అనుగుణంగానే టాటా పవర్ వారు తీసుకొచ్చిన సోలార్ పానెళ్లకు ఆదరణ పెరుగుతోంది. తాజాగా వీటి విక్రయాలు రికార్డు స్థాయిని దాటేశాయి. ఎండాకాలం రాగానే ముందుగా గుర్తొచ్చేది.. గుండె గుబేలుమనిపించేది కరెంటు చార్జీలే. దీని నుంచి కాపాడుకునేందుకు చాలా మంది సోలార్ పానెళ్ల వినియోగంపై మొగ్గు చూపుతున్నారు. సోలార్ పానెళ్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు సైతం మద్దతునిస్తున్నాయి. అందులో భాగంగానే కేంద్రం సూర్య ఘర్ యోజన పథకాన్ని కూడా తీసుకొచ్చింది. ఇంటిపై సోలార్ పానెళ్లను వినియోగించుకునే వారికి ఏకంగా 30 నుంచి 40 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై అవగాహన పెరిగి సోలార్ పానెళ్ల వాడకం కూడా పెరుగుతోంది. తాజాగా టాటా పవర్ సంస్థ సోలార్ పానెళ్ల విక్రయాల్లో రికార్డు క్రియేట్ చేసింది. గృహ వినియోగదారులను సౌర విద్యుత్తు వినియోగం వైపు ప్రోత్సహించి, మామూలు కరెంటు వినియోగాన్ని తగ్గించి వారికి విద్యుత్తు భారం నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే రూఫ్ టాప్ సోలార్ ప్రోగ్రామ్. దీని ద్వారా ఇంటిపైన సోలార్ ప్యానెళ్లు అమర్చి పగలంతా మీరు సౌర విద్యుత్తు ఉపయోగించుకుని రాత్రి పూట మాత్రం డిస్కంలు సరఫరా చేసే విద్యుత్తును ఉపయోగించుకునేలా చేయడమే ఈ పథకం ప్రత్యేకత. టాటా పవర్ భారతదేశంలో రూఫ్‌టాప్ సోలార్ రంగంలో అద్భుతమైన మైలురాయిని సాధించింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్లను పూర్తి చేసిన ఈ సంస్థ, మొత్తం 3 గిగావాట్ల సామర్థ్యంతో ఈ రంగంలో అగ్రగామిగా నిలిచింది. 700కు పైగా నగరాల్లో విస్తరించి, సుస్థిర భవిష్యత్తు కోసం భారత్‌ను ముందుకు నడిపిస్తూ, దేశంలోనే నంబర్ వన్ రూఫ్‌టాప్ సోలార్ ప్రొవైడర్‌గా తన స్థానాన్ని సుదృఢం చేసుకుంది. గత 10 ఏళ్లుగా బ్రిడ్జ్ టు ఇండియా గుర్తింపు పొందిన టాటా పవర్, తమ 'ఘర్ ఘర్ సోలార్' కార్యక్రమం ద్వారా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (పీఎంఎస్జీవై)కు భారీగా తోడ్పడుతోంది. తమిళనాడులోని అత్యాధునిక ప్లాంట్‌లో సర్టిఫికేషన్ పొందిన సోలార్ ప్యానెళ్లను తయారు చేస్తూ, ఈ పథకానికి సాధికారత కల్పిస్తోంది. ఇంకా, 25 ఏళ్ల వారంటీతో కూడిన అత్యుత్తమ నాణ్యత గల సోలార్ మాడ్యూల్స్, సులభమైన ఫైనాన్సింగ్ ఆప్షన్లతో కస్టమర్లకు అండగా నిలుస్తోంది. టాటా పవర్ సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలు విద్యుత్ బిల్లులను 80 శాతం వరకు తగ్గించడంతో పాటు, 4-7 ఏళ్లలో పెట్టుబడిని వెనక్కి పొందే అవకాశం కల్పిస్తాయి. విద్యుత్ టారిఫ్‌లు సంవత్సరానికి 3-5 శాతం పెరుగుతున్న నేపథ్యంలో, ఈ వ్యవస్థ ఆర్థిక భారం నుంచి రక్షణ అందిస్తుంది. 20కి పైగా ఆర్థిక భాగస్వాముల సహకారంతో సౌర విద్యుత్‌ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు కంపెనీ కృషి చేస్తోంది.

## భారతదేశంలో అత్యంత చౌకైన,
## అత్యధిక మైలేజ్ ఇచ్చే కారు ఏదో తెలుసా?












కారు కొనడం అనే అంశం వచ్చినప్పుడల్లా ప్రజలు మైలేజ్ గురించి అడుగుతారు. కారు లక్షణాలు, ఇంజిన్ బాగుండి, కారు మంచి మైలేజీని ఇవ్వకపోతే ప్రజలు దానిని కొనాలనే నిర్ణయాన్ని మార్చుకుంటారు. మైలేజీని అందించే కార్లు ఎల్లప్పుడూ భారతీయ కార్ల కొనుగోలుదారులకు ఇష్టమైనవి. భారతదేశంలో వినియోగదారులు ముఖ్యంగా మధ్యతరగతికి చెందిన వారు, ఈ కార్లను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ఇది చూడటానికి బాగుండే కారు, తక్కువ బడ్జెట్‌లో మంచి మైలేజీని ఇస్తుంది. ఆల్టోతో ప్రారంభించి మంచి మైలేజీని అందించే అనేక కార్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. భారతదేశంలో వినియోగదారులు ముఖ్యంగా మధ్యతరగతికి చెందిన వారు, ఈ కార్లను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ఇది చూడటానికి బాగుండే కారు, తక్కువ బడ్జెట్‌లో మంచి మైలేజీని ఇస్తుంది. ఆల్టోతో ప్రారంభించి మంచి మైలేజీని అందించే అనేక కార్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. చాలా మారుతి కార్లు వాటి మైలేజ్ కారణంగా ప్రజాదరణ పొందాయి. మీరు అత్యధిక మైలేజీని అందించే కారు కోసం చూస్తున్నట్లయితే, మారుతి సెలెరియో మీకు మంచి ఎంపిక. ప్రస్తుతం, మారుతి సెలెరియో అధిక మైలేజీని అందించే పెట్రోల్ ఇంజిన్‌తో కూడిన ఇంధన-సమర్థవంతమైన కారు. కంపెనీ ప్రకారం, మారుతి సెలెరియో పెట్రోల్ వేరియంట్ లీటరుకు 26.68 కి.మీ. ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుంది. చాలా మారుతి కార్లు వాటి మైలేజ్ కారణంగా ప్రజాదరణ పొందాయి. మీరు అత్యధిక మైలేజీని అందించే కారు కోసం చూస్తున్నట్లయితే, మారుతి సెలెరియో మీకు మంచి ఎంపిక. ప్రస్తుతం, మారుతి సెలెరియో అధిక మైలేజీని అందించే పెట్రోల్ ఇంజిన్‌తో కూడిన ఇంధన-సమర్థవంతమైన కారు. కంపెనీ ప్రకారం, మారుతి సెలెరియో పెట్రోల్ వేరియంట్ లీటరుకు 26.68 కి.మీ. ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుంది. మారుతి సెలెరియో డిజైన్ చాలా ఆకర్షణీయంగా, ఆధునికంగా ఉంది. ఇది కస్టమర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఇంటీరియర్స్‌లో కూడా మార్పులు చేసింది కంపెనీ. కొత్త టాప్-ఎండ్ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, స్మార్ట్ రివర్స్ పార్కింగ్ సెన్సార్ల వంటి ఫీచర్లు, అయితే కారు భద్రత కోసం గ్లోబల్ రేటింగ్‌ను పొందింది. మారుతి సెలెరియో డిజైన్ చాలా ఆకర్షణీయంగా, ఆధునికంగా ఉంది. ఇది కస్టమర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఇంటీరియర్స్‌లో కూడా మార్పులు చేసింది కంపెనీ. కొత్త టాప్-ఎండ్ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, స్మార్ట్ రివర్స్ పార్కింగ్ సెన్సార్ల వంటి ఫీచర్లు, అయితే కారు భద్రత కోసం గ్లోబల్ రేటింగ్‌ను పొందింది. మారుతి సెలెరియో ప్రత్యేకంగా ఇంజిన్ డ్రా, హైబ్రిడ్ టెక్నాలజీతో రూపొందించింది. ఇది తక్కువ ఇంధన వినియోగంతో ఎక్కువ దూరాలను కవర్ చేయడానికి వీలు కల్పిస్తుంది. సెలెరియో పెట్రోల్ వేరియంట్ లీటరుకు 26.68 కి.మీ మైలేజీని అందిస్తుంది. అయితే దాని వేరియంట్ కిలోకు 35.60 కి.మీ మైలేజీని అందిస్తుంది. ఈ మైలేజ్ సెలెరియోను భారత మార్కెట్లో అత్యధిక మైలేజ్ ఇచ్చే కారుగా నిలిపింది. మారుతి సెలెరియో ప్రత్యేకంగా ఇంజిన్ డ్రా, హైబ్రిడ్ టెక్నాలజీతో రూపొందించింది. ఇది తక్కువ ఇంధన వినియోగంతో ఎక్కువ దూరాలను కవర్ చేయడానికి వీలు కల్పిస్తుంది. సెలెరియో పెట్రోల్ వేరియంట్ లీటరుకు 26.68 కి.మీ మైలేజీని అందిస్తుంది. అయితే దాని వేరియంట్ కిలోకు 35.60 కి.మీ మైలేజీని అందిస్తుంది. ఈ మైలేజ్ సెలెరియోను భారత మార్కెట్లో అత్యధిక మైలేజ్ ఇచ్చే కారుగా నిలిపింది. సెలెరియో డ్యూయల్ ఎయిర్‌బ్యాగులు, తో కూడిన వెనుక తలుపు చైల్డ్ లాక్, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, వెనుక కెమెరా వంటి అనేక గొప్ప భద్రతా ఫీచర్స్‌తో వస్తుంది. ఇంకా ఇది స్మార్ట్ రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, కనెక్ట్ చేయబడిన కార్ టెక్నాలజీని కూడా కలిగి ఉంది. సెలెరియో డ్యూయల్ ఎయిర్‌బ్యాగులు, తో కూడిన, వెనుక తలుపు చైల్డ్ లాక్, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, వెనుక కెమెరా వంటి అనేక గొప్ప భద్రతా ఫీచర్స్‌తో వస్తుంది. ఇంకా ఇది స్మార్ట్ రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, కనెక్ట్ చేయబడిన కార్ టెక్నాలజీని కూడా కలిగి ఉంది. భారత మార్కెట్లో మారుతి సెలెరియో ధర రూ. 5.64 లక్షల నుండి ప్రారంభమై రూ. 7.37 లక్షల వరకు ఉంటుంది (ఎక్స్-షోరూమ్). సెలెరియో 998 ఇంజిన్‌తో వస్తుంది. ఇది 65.71 %ఎప్త్రజూ% శక్తిని, 89 %చీఎ% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మంచి మైలేజీ ఉన్నప్పటికీ, గత కొన్ని సంవత్సరాలుగా సెలెరియో అమ్మకాలు గణనీయంగా తగ్గాయి. ఎందుకంటే ఈ ధర వద్ద, మారుతి వాగన్‌ఆర్ కస్టమర్లకు బాగా నచ్చుతోంది. భారత మార్కెట్లో మారుతి సెలెరియో ధర రూ. 5.64 లక్షల నుండి ప్రారంభమై రూ. 7.37 లక్షల వరకు ఉంటుంది (ఎక్స్-షోరూమ్). సెలెరియో 998%ఎఎ% ఇంజిన్‌తో వస్తుంది. ఇది 65.71 %ఎప్త్రజూ% శక్తిని, 89 %చీఎ% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మంచి మైలేజీ ఉన్నప్పటికీ, గత కొన్ని సంవత్సరాలుగా సెలెరియో అమ్మకాలు గణనీయంగా తగ్గాయి. ఎందుకంటే ఈ ధర వద్ద, మారుతి వాగన్‌ఆర్ కస్టమర్లకు బాగా నచ్చుతోంది.

# మరో నాలుగు రోజుల్లో కొత్త బుల్లెట్ బండి లాంచ్.. స్టన్నింగ్ ఫీచర్లు ఇవే..!











భారతదేశంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్స్‌ను బుల్లెట్ బండి అని ముద్దుగా పిలుచుకుంటారు. దేశంలో వయస్సుతో సంబంధం లేకుండా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్స్ ఫ్యాన్స్ ఉంటారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇటీవల కాలంలో ఇతర కంపెనీల నుంచి వస్తున్న పోటీ నేపథ్యంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా ఎప్పటికప్పుడు కొత్త బైక్స్‌ను మార్కెట్‌లో లాంచ్ చేస్తుంది. ఈ నేపథ్యంలో భారతదేశంలో మరో నాలుగు రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ లాంచ్ కానుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ మరిన్ని వివరాలను తెలుసుకుందాం. రాయల్ ఎన్‌ఫీల్డ్ మార్చి 27న భారతదేశంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్లాసిక్ 650ను విడుదల చేయనుంది. 650సీసీ క్రూయిజర్ బైకెన్ 650, సూపర్ మీటియర్ 650, ఇంటర్ సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650, బేర్ 650 తర్వాత బ్రాండ్ నుంచి రిలీజ్ అయ్యే బైక్ క్లాసిక్ 650. రాయల్ ఎన్‌ఫీల్డ్ మార్చి 27న భారతదేశంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్లాసిక్ 650ను విడుదల చేయనుంది. 650సీసీ క్రూయిజర్ బైకెన్ 650, సూపర్ మీటియర్ 650, ఇంటర్ సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650, బేర్ 650 తర్వాత బ్రాండ్ నుంచి రిలీజ్ అయ్యే బైక్ క్లాసిక్ 650. రాయల్ ఎన్‌ఫీల్డ్ గత సంవత్సరం కొత్త క్లాసిక్ 650ని ఆవిష్కరించింది. డిజైన్ పరంగా ఇది క్లాసిక్ 350లో మాదిరిగానే రెట్రో లుక్‌తో లాంచ్ చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్‌లో 647 సీసీ, ఎయిర్/ఆయిల్-కూల్డ్, ప్యారలల్-ట్విన్ ఇంజిన్‌తో వస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ గత సంవత్సరం కొత్త క్లాసిక్ 650ని ఆవిష్కరించింది. డిజైన్ పరంగా ఇది క్లాసిక్ 350లో మాదిరిగానే రెట్రో లుక్‌తో లాంచ్ చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్‌లో 647 సీసీ, ఎయిర్/ఆయిల్-కూల్డ్, ప్యారలల్-ట్విన్ ఇంజిన్‌తో వస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ 46.4 హెచ్‌పీ పవర్, 52.3 ఎన్ఎం గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేసి స్లిప్-అండ్-అసిస్ట్ క్లచ్‌తో వస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ 46.4 హెచ్‌పీ పవర్, 52.3 ఎన్ఎం గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేసి స్లిప్-అండ్-అసిస్ట్ క్లచ్‌తో వస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 క్లాసిక్ ఇంజిన్, అండర్ పిన్నింగ్‌లను షాట్గన్ 650తో పంచుకుంటుంది. ఇది ఒకే ఫ్రేమ్‌తో వస్తుంది. అలాగే ఒకేలాంటి సస్పెన్షన్ సెటప్‌ను ఉపయోగిస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 క్లాసిక్ ఇంజిన్, అండర్ పిన్నింగ్‌లను షాట్గన్ 650తో పంచుకుంటుంది. ఇది ఒకే ఫ్రేమ్‌తో వస్తుంది. అలాగే ఒకేలాంటి సస్పెన్షన్ సెటప్‌ను ఉపయోగిస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ సింగిల్ 320 ఎంఎం డిస్క్ బ్రేక్, వెనుక భాగంలో 300 ఎంఎం సింగిల్ డిస్క్ బ్రేక్స్‌తో వస్తాయి. క్లాసిక్ 650 బైక్ డ్యూయల్ ఛానల్ ఏబీఎస్‌తో ఆకట్టుకుంటుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ సింగిల్ 320 ఎంఎం డిస్క్ బ్రేక్, వెనుక భాగంలో 300 ఎంఎం సింగిల్ డిస్క్ బ్రేక్స్‌తో వస్తాయి. క్లాసిక్ 650 బైక్ డ్యూయల్ ఛానల్ ఏబీఎస్‌తో ఆకట్టుకుంటుంది.

# ముందస్తు పన్ను చెల్లింపులకు ముగిసిన గడువు. జరిమానా బాదుడు తప్పదంతే..!





భారతదేశంలోని పౌరులు నిర్ణీత ఆదాయం దాటాక ఆదాయపు పన్ను చెల్లించడం తప్పనిసరి. అయితే కొంత మంది వ్యాపారస్తులు తమ వ్యాపార టర్నోవర్‌కు అనుగుణంగా ముందస్తు పన్ను చెల్లింపులు చేస్తూ ఉంటారు. కానీ ముందస్తు పన్ను చెల్లింపు గడువు మార్చి 15, 2025తో ముగిసింది. ముందస్తు పన్ను గడువు ముగియడంతో పన్ను చెల్లింపుదారులు జరిమానాలు చెల్లించాల్సి ఉంటుంది. ముందస్తు పన్ను అనేది పన్ను చెల్లింపుదారులు తమ ప్రస్తుత ఆదాయాన్ని అంచనా వేసి వారి పన్ను బాధ్యత ఒక నిర్దిష్ట పరిమితిని మించి ఉంటే ఆర్థిక సంవత్సరం అంతటా వాయిదాల రూపంలో పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ముందస్తు పన్ను గడువును పన్ను చెల్లింపుదారులు దాటితే తక్కువ చెల్లింపు లేదా గడువు తేదీలోపు ముందస్తు పన్ను వాయిదాలను చెల్లించకపోతే సెక్షన్ 234సీ కింద నెలకు 1 శాతం సాధారణ వడ్డీని చెల్లించాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అదనంగా పన్ను చెల్లింపుదారుడు ఆర్థిక సంవత్సరం చివరి నాటికి (అంటే మార్చి 31) మొత్తం పన్ను బాధ్యతలో కనీసం 90 శాతం చెల్లించడంలో విఫలమైతే వారు సెక్షన్ 234బీ కింద నెలకు మరో 1 శాతం లేదా నెలలో కొంత భాగాన్ని సాధారణ వడ్డీగా చెల్లించాల్సి ఉంటుందని చెబుతున్నారు.

### జరిమానా బాదుడు నుంచి రక్షణ ఇలా

సెక్షన్ 234బీ, 234 సీ కింద వడ్డీని తగ్గించడానికి పన్ను చెల్లింపుదారులు ఏదైనా బకాయి ఉన్న పన్నును వీలైనంత త్వరగా చెల్లించాలని నిపుణులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో పన్ను అధికారుల ఆమోదానికి లోబడి చెల్లుబాటు అయ్యే, సహేతుకమైన కారణం ఉంటే వారు వడ్డీ మాఫీ కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. మార్చి 31, 2025 కి ముందు ఒకేసారి ఒకేసారి చెల్లించడం వల్ల సెక్షన్ 234బీ కింద వడ్డీని నివారించవచ్చని పేర్కొంటున్నారు. ఇలా చేస్తే ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు మొత్తం పన్ను బాధ్యతలో 90 శాతం చెల్లించినట్లే అని పేర్కొంటున్నారు. అయితే మిస్డ్ పేమెంట్ వాయిదా, వాస్తవ చెల్లింపు తేదీ మధ్య కాలానికి వడ్డీ ఇప్పటికీ వర్తిస్తుంది. పన్ను చెల్లింపుదారులు ముందస్తు పన్ను గడువును కోల్పోతే వారు సెక్షన్ 234 బీ, 234సీ కింద వడ్డీని పూర్తిగా తప్పించుకోలేరు. కానీ కొన్ని టిప్స్ తీసుకుంటే బాధ్యతను తగ్గించడంలో సహాయపడతాయి. మార్చి 31 తర్వాత సెక్షన్ 234బీ కింద వడ్డీ నెలకు 1 శాతం లేదా దానిలో కొంత భాగాన్ని వసూలు చేస్తారు. కాబట్టి బకాయి ఉన్న పన్ను మొత్తాన్ని వెంటనే చెల్లించడం వల్ల వడ్డీ బాధ్యతను తగ్గించవచ్చు. ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేయడానికి ముందు సెక్షన్ 140ఏ కింద స్వీయ-అంచనా పన్ను చెల్లించడం వల్ల సెక్షన్ 234బీ కింద వడ్డీని మరింత పరిమితం చేయవచ్చు. సరైన టీడీఎస్ తగ్గింపులు భవిష్యత్తు ముందస్తు పన్ను వాయిదాలను సకాలంలో చెల్లించడం వల్ల సెక్షన్లు 234బీ, 234సీ కింద భవిష్యత్తులో వడ్డీని నివారించవచ్చు. సెక్షన్లు 234బీ, 234సీ కింద వడ్డీ తప్పనిసరి అయినప్పటికీ సహేతుకమైన కారణం ఉన్న సందర్భాల్లో పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 119(2)(ఏ) కింద అసెస్సింగ్ ఆఫీసర్ (ఏఓ)కి వడ్డీ మాఫీ లేదా తగ్గింపు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

## గుడ్‌న్యూస్ వేసవిలో ఉల్లి ధర మరింత తగ్గనుందా..? కేంద్రం ప్లాన్ ఏంటి?



సెప్టెంబర్ 2024 నుండి ఎగుమతి సుంకం అమలు చేయబడినప్పటికీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 18 వరకు దేశంలో ఉల్లిపాయ ఎగుమతులు 11.65 లక్షల టన్నులకు చేరుకున్నాయి. 2024 సెప్టెంబర్‌లో నెలవారీ ఉల్లిపాయల ఎగుమతి 0.72 లక్షల టన్నులుగా ఉంది. ఈ ఏడాది. రాబోయే వేసవిలో ఉల్లిపాయలు ఖరీదైనవి అవుతాయా? వేసవిలో ఉల్లిపాయలకు డిమాండ్ పెరుగుతుంది? దాని సరఫరా, ధరలను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. కానీ ఇప్పుడు ప్రభుత్వం దేశం నుండి ఉల్లిపాయలను ఎగుమతి చేయడాన్ని సులభతరం చేసింది. వేసవిలో ఉల్లిపాయల ధరలు స్థిరంగా ఉంటాయా? ప్రస్తుతం భారతదేశంలో ఉల్లిపాయల ఎగుమతిపై సుంకం ఉంది. దీని రేటు 20 శాతం. ఇప్పుడు ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి ఉల్లిపాయ ఎగుమతిపై ఈ 20 శాతం సుంకాన్ని ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది.

### ప్రభుత్వం ఈ నిర్ణయం ఎందుకు తీసుకుంది?

20 శాతం ఎగుమతి సుంకాన్ని ఉపసంహరించుకునే నిర్ణయం గురించి ప్రభుత్వ అధికారిక ప్రకటనలో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ చర్య తీసుకున్నట్లు పేర్కొంది. దీని ప్రకారం, వినియోగదారుల శాఖ నుండి లేఖ అందిన తర్వాతే రెవెన్యూ శాఖ 20 శాతం ఎగుమతి సుంకాన్ని ఉపసంహరించుకోవడానికి నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వం 2024 సెప్టెంబర్‌లో ఉల్లిపాయ ఎగుమతిపై ఈ సుంకాన్ని విధించింది. ఉల్లి రైతులకు వారి ఉత్పత్తులపై ప్రయోజనం చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అదే సమయంలో సాధారణ వినియోగదారులకు ఉల్లి ధరలను తక్కువగా ఉంచడం పట్ల ప్రభుత్వ నిబద్ధతను చూపిస్తుంది. రబీ పంట సమయంలో ఉల్లిపాయలు బాగా వస్తాయని భావిస్తున్నారు. అందువల్ల, ఉల్లిపాయల టోకు, రిటైల్ ధరలు తగ్గాయని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొంది. సెప్టెంబర్ 2024 నుండి ఎగుమతి సుంకం అమలు చేయబడినప్పటికీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 18 వరకు దేశంలో ఉల్లిపాయ ఎగుమతులు 11.65 లక్షల టన్నులకు చేరుకున్నాయి. 2024 సెప్టెంబర్‌లో నెలవారీ ఉల్లిపాయల ఎగుమతి 0.72 లక్షల టన్నులుగా ఉంది. ఈ ఏడాది జనవరిలో ఇది 1.85 లక్షల టన్నులకు పెరిగింది. రబీ పంట సరఫరా పెరగడం వల్ల మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి ప్రధాన ఉత్పత్తి రాష్ట్రాలలో ఉల్లి ధరలు పడిపోయాయి. ఆసియాలోనే అతిపెద్ద హోల్‌సేల్ ఉల్లిపాయ మార్కెట్లు అయిన మహారాష్ట్రలోని లాసల్‌గావ్, పింపాల్‌గావ్‌లలో మార్చి 21న ధరలు వరుసగా క్వింటాలుకు రూ. 1,330, రూ. 1,325గా ఉన్నాయి. గత నెలలో అఖిల భారత స్థాయిలో ఉల్లిపాయల ధరలు సగటున 39 శాతం తగ్గాయని మంత్రిత్వ శాఖ చెబుతోంది. అదేవిధంగా గత నెలలో ఉల్లిపాయల రిటైల్ ధర సగటున 10 శాతం తగ్గింది.

### భవిష్యత్తులో కూడా ఉల్లిపాయలు చౌకగా ఉంటాయా?

రాబోయే నెలల్లో దేశంలో ఉల్లిపాయ ధరలు అదుపులో ఉంటాయని భావిస్తున్నారు. ఈ ఏడాది రబీ పంటలో ఉల్లి ఉత్పత్తి 227 లక్షల టన్నులు ఉంటుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఇది గత సంవత్సరం 192 లక్షల టన్నుల కంటే 18 శాతం ఎక్కువ. భారతదేశ మొత్తం ఉత్పత్తిలో 70-75 శాతం వాటా కలిగిన రబీ పంట ఉల్లిపాయలు, అక్టోబర్-నవంబర్‌లో ఖరీఫ్ పంట సరఫరా ప్రారంభమయ్యే వరకు మార్కెట్లో ధరలను స్థిరంగా ఉంచడానికి చాలా అవసరం.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332